

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 12 మార్చి 2022 సంపుటి: 03 సంచిక: 184 పేజీలు: 4 వెల: రూ 3-00

# ఏపీ వార్షిక బడ్జెట్ రూ.2.56 లక్షల కోట్లు



అమరావతి: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా.. ఏపీ వార్షిక బడ్జెట్ 2022–23ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టారు. తిరువళ్వార్ సూక్తులతో బడ్జెట్ ప్రసంగం మొదలుపెట్టిన మంత్రి బుగ్గన.. బడ్జెట్ వివరాలను సభకు వివరించారు. మధ్యమధ్యలో గురజాడ అప్పారావు, శ్రీశ్రీ కవితలను చదివి వినిపించారు.విపత్తును ఎదుర్కొన్నప్పుడే మన సామర్థ్యం తెలుస్తుందన్న మంత్రి బుగ్గన.. నీతి ఆయోగ్ విడుదల చేసిన పలు నివేదికల్లో ఏపీకి దక్కిన ఘనత గురించి వివరించారు. సంక్షేమ పథకాల సమర్థవంతంగా అమలు చేయడం.. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రెండింతలు కేటాయింపులు పెంచినట్లు తెలిపారు. కరోనాలాంటి మహమ్మారిని ఎదుర్కొంటూ.. వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించిందని మంత్రి బుగ్గన గుర్తు చేశారు.

ఇక 2022–23 వార్షిక బడ్జెట్ రూ. 2,56,256 కోట్లు గా పేర్కొన్న మంత్రి బుగ్గన.. రెవెన్యూ వ్యయం రూ. 2, 08, 261 కోట్లు, మూల ధన వ్యయం రూ. 47, 996 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 17, 036 కోట్లు, ద్రవ్య లోటు రూ. 48, 724 కోట్లు, జీఎస్‌డీపీ రెవెన్యూ లోటు 1.27 శాతంగా బడ్జెట్‌లో పొందుపర్చారు.మొత్తం బడ్జెట్ – రూ. 2,56,256 కోట్లు ,రెవెన్యూ వ్యయం – రూ. 2,08,261 కోట్లు మూలధన వ్యయం – రూ. 47,996 కోట్లురెవెన్యూ లోటు – రూ. 17,036 కోట్లుద్రవ్యలోటు – రూ. 48,724 కోట్లువైఎస్సార్ రైతు భరోసా రూ. 3,900 కోట్లువైఎస్సార్ పెన్షన్ కానుక పథకం రూ. 18 వేల కోట్లుఎస్సీ సబ్ ప్లాన్ రూ. 18,518 కోట్లుఎస్టీ సబ్ ప్లాన్ రూ. 6,145 కోట్లుబీసీ సబ్ ప్లాన్ రూ. 29,143 కోట్లు బీసీ సంక్షేమం రూ. 20,962 కోట్లుమైనార్టీ యాక్షన్ ప్లాన్ రూ. 3,532 కోట్లుఈబీసీల సంక్షేమం రూ 6,639 కోట్లుసోషల్ వెల్ఫేర్ 12,728 కోట్లుఈడబ్ల్యూఎస్ రూ. 10,201 కోట్లు

పలు రంగాలకు కేటాయింపులు

వ్యవసాయం: రూ. 11,387.69 కోట్లు. వైద్య శాఖ 15,384 కోట్లు పశుసంవర్ధకం: రూ. 1568.83 కోట్లు. బీసీ సంక్షేమం: రూ. 20,962.06 కోట్లు రోడ్లు, భవనాల శాఖ రూ. 8,581 కోట్లు పర్యావరణ, అటవీ: రూ. 685.36 కోట్లు. ఉన్నత విద్య: రూ. 2,014.30 కోట్లు. విద్యుత్: రూ. 10,281.04 కోట్లు. సెకండరీ ఎడ్యుకేషన్: రూ. 27,706.66 కోట్లు. ఎకానమికల్ బ్యాక్ వర్డ్: రూ. 10,201.60 కోట్లు. సివిల్ సప్లైస్: రూ. 3,719.24 కోట్లు. ఫైనాన్స్: రూ. 58,583.61 కోట్లు జీఏడీ: రూ. 998.55 కోట్లు. సచివాలయ వ్యవస్థ: రూ. 3,396.25 కోట్లు మహిళా శిశు సంక్షేమం రూ. 4,382 కోట్లు క్రీడల శాఖ రూ. 290 కోట్లు పరిశ్రమల శాఖ రూ. 2,755 కోట్లు హోంశాఖ 7,586 కోట్లు

సంక్షేమ పథకాల అమలు కోసం..వైఎస్సార్ పెన్షన్ కానుక –రూ. 18 వేల కోట్లువైఎస్సార్ రైతు భరోసా –రూ. 3, 900 కోట్లుగనన్న విద్యా దీవెన –రూ. 2, 500 కోట్లుజగనన్న వసతి దీవెన –రూ. 2, 083 కోట్లువైఎస్సార్–పీఎం ఫసల్ బీమా యోజన–రూ. 1, 802 కోట్లువైఎస్సార్ స్వయంసహకార సంఘాల(గ్రామీణ) ఉచిత వడ్డీరహిత రుణాలు రూ. 600 కోట్లువైఎస్సార్ స్వయంసహకార సంఘాల(అర్బన్) ఉచిత వడ్డీరహిత రుణాలు రూ. 200 కోట్లువైఎస్సార్ వడ్డీ రహిత రైతు రుణాలు–రూ. 500 కోట్లువైఎస్సార్ కాపు నేస్తం –రూ. 500 కోట్లు వైఎస్సార్ జగనన్న చేదోడు–రూ. 300 కోట్లువైఎస్సార్ వాహన మిత్ర–రూ. 260 కోట్లువైఎస్సార్ నేతన్న నేస్తం– రూ. 199 కోట్లువైఎస్సార్ మత్స్యకార భరోసా–రూ. 120.49 కోట్లుమత్స్యకారుల డీజిల్ సబ్సిడీ–రూ. 50 కోట్లురైతుల ఎక్స్‌గ్రేషియా–రూ. 20కోట్లులా నేస్తం– రూ. 15 కోట్లుజగనన్న తోడు–రూ. 25 కోట్లుఈబీసీ నేస్తం రూ. 590 కోట్లువైఎస్సార్ ఆసరా – రూ. 6, 400 కోట్లువైఎస్సార్ చేయూత–రూ. 4, 235 కోట్లుఅమ్మ ఒడి–రూ. 6, 500 కోట్లు

సామాజిక సేవారంగంలో కేటాయింపులు:

విద్యకు–రూ. 30, 077 కోట్లు హౌసింగ్– రూ. 4,791.69 కోట్లు లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ః రూ. 1,033.86 కోట్లు వైద్యం–రూ. 15, 384.26 కోట్లు సామాజిక భద్రత మరియు సంక్షేమంః రూ. 4,331. 85 కోట్లు క్రీడలు, యువత –రూ. 140.48 కోట్లు సాంకేతిక విద్య– రూ. 413.5 కోట్లుపట్టణాభివృద్ధి– రూ. 8,796 కోట్లుతాగునీరు, పారిశుధ్యం– రూ. 2, 133.63 కోట్లుసంక్షేమం– రూ. 45,955 కోట్లు – గతేడాది రూ. 27, 964 కోట్లుమొత్తంగా సామాజిక సేవా రంగాల కోసంః రూ. 1,13,340.20 కోట్లు(మొత్తంగా బడ్జెట్ లో సామాజిక సేవా రంగానికి 44. 23 శాతం)ఇవికాకుండా, సాధారణ సేవలకు రూ. 73, 609.63 కోట్లు వ్యవసాయ అనుబంధ రంగాలుః రూ. 13, 630.10 కోట్లుఇంధన రంగంః రూ. 10, 281.04 కోట్లుజనరల్ ఎకో సర్వీసెస్–రూ. 4,420. 07 కోట్లుఇండస్ట్రీ అండ్ మినరల్స్– రూ. 2,755. 17 కోట్లుఇరిగేషన్ ఫ్లడ్ కంట్రోల్–రూ. 11, 482.37 కోట్లుగ్రామీణాభివృద్ధి– రూ. 17, 109.04 కోట్లుసైన్స్ అండ్ టెక్నాలజీ– రూ. 11.78 కోట్లుట్రాన్స్ పోర్టుః రూ. 9, 617. 15 కోట్లుమొత్తంగా ఆర్థిక సేవల రంగానికిః రూ. 69, 306. 74 కోట్లు( బడ్జెట్ లో 27.5 శాతం)

## వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి కన్నబాబు



ఏపీ వార్షిక బడ్జెట్ 2022–23లో భాగంగా వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి కురసాల కన్నబాబు శాసనసభలో ప్రవేశపెట్టారు. రైతుల సంక్షేమవే ధ్యేయంగా వైఎస్ జగన్ ప్రభుత్వం ముందుకెళ్తోందన్న మంత్రి కన్నబాబు.. రాయితీలతో పాటు నాణ్యత అందించే విషయంలో ఎక్కడా తగ్గకుండా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయం కోసం వార్షిక బడ్జెట్‌లో రూ. 11,387.69 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మార్కెటింగ్ యార్డుల్లో నాడు–నేడు, మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి 614.23 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అలాగే సహకార శాఖకు రూ. 248.45 కోట్లు, ఆహార శుద్ధి విభాగానికి 146.41 కోట్లు, ఉద్యానశాఖకు 554 కోట్లు, పట్టు పరిశ్రమకు 98.99 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆచార్య ఎంజీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 421.15 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి 59.91 కోట్లు, వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి 122.50 కోట్లు కేటాయించినట్లు మంత్రి కన్నబాబు తెలిపారు. పశు సంవర్ధక శాఖకు 1027.82 కోట్లు, మత్స్య శాఖ అభివృద్ధి కోసం రూ. 337.23 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం రూ. 5000 కోట్లు. వైఎస్సార్ జలకళకు 50 కోట్ల కేటాయింపులతో పాటు నీటి పారుదల రంగానికి 11450.94 కోట్ల ప్రతిపాదన ఉంచింది ఏపీ ప్రభుత్వం.

## ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిబంధనలు ఉల్లంఘించారు: లోకేష్

అమరావతి: వైసీపీ కోటరీ బాగుపడాలన్న రీతిలో బడ్జెట్ ప్రవేశపెట్టారని టీడీపీ నేత లోకేష్ తప్పుబట్టారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిబంధనలు ఉల్లంఘించారని దుయ్యబట్టారు. బీసీల ఊసే లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం కోతలు పెడుతోందని ధ్వజమెత్తారు. హాజరు శాతం పేరుతో అమ్మఒడిలో భారీ కోత పెట్టారని విమర్శించారు. మాజీ సీఎంలు ఎన్టీఆర్, చంద్రబాబు కలిసి రూ.1,850 పెన్షన్ ఇస్తే.. తండ్రి, కొడుకులు కలిసి ఇచ్చింది రూ.625 మాత్రమేనని తెలిపారు. అన్ని వర్గాలను జగన్‌రెడ్డి మోసం చేశారని లోకేష్ ఆరోపించారు.

### ఆయన స్ఫూర్తితోనే సీఎం జగన్ ప్రభుత్వం కూడా..

## నోబెల్ గ్రహీత కథ చెప్పిన బుగ్గన



“ఈరోజు ప్రతి బిడ్డకు జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు, ఆరోగ్య హక్కు, విద్య హక్కు భద్రత హక్కు, గౌరవ హక్కు, సమానత్వం, శాంతి హక్కు ఉండాల్సిన సమయం ఇది” సామాజిక ఉద్యమకారుడు కైలాష్ సత్యార్థి చెప్పిన మాటలివి. ఈ స్ఫూర్తితోనే వైఎస్ జగన్ నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం కూడా చిన్నారుల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా బాలల సంక్షేమ పద్దును వివరిస్తూ నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి గురించి ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఓ ఆసక్తికరమైన కథ చెప్పారు. చిన్నతనంలో సత్యార్థికి ఎదురైన అనుభవం గురించి సందర్భోచితంగా ప్రసంగం మధ్యలో ప్రస్తావించారు ఆర్థిక మంత్రి బుగ్గన. “కైలాష్ సత్యార్థి వాస్తవానికి సంపన్న కుటుంబంలో పుట్టారు. చిన్నతనంలో ఆయనకు ఎదురైన ఓ సంఘటనే బాలల హక్కుల కోసం ఆయన పోరాడేలా చేసింది. ఓ రోజూ స్కూలుకు వెళుతూ బడి బయట ఓ చెప్పులు కుట్టే కుర్రాడిని చూశారు. తానెందుకు బడికి పోగలుగుతున్నాను.. ఆ కుర్రాడెందుకు చెప్పులు కుట్టుకుంటూ బతకున్నాడని ఆనాడు కైలాష్ సత్యార్థి ఆలోచించారు. దానిపై చాలా రోజుల మదన పడ్డారు. ఓ రోజు వర్షం పడుతుంటే.. చెప్పులు నానుతున్నాయంటూ ఆ చెప్పులు కుట్టే పిల్లాడిపై అతడి తండ్రి అరిచాడట. అది చూసి ఓ వైపు మనిషి తడవకుండా ఉండేందుకు గొడుగు పట్టుకుంటుంటే.. ఇక్కడ చెప్పులు తడవకూడదంటూ తండ్రి అరిచాడెందుకని కైలాష్ సత్యార్థి ఆవేదన చెందారు. ఆ పిల్లాడు బడికి ఎందుకు వెళ్లకూడదని అనుకున్నారు. అలాంటి పిల్లలకోసం ‘బచ్ పన్ బచావో’ అనే సంస్థను స్థాపించారు. ఆ సంస్థ ద్వారా దాదాపు 83 వేల మంది పిల్లలకు పని నుంచి విముక్తి కల్పించారు” అని కైలాష్ సత్యార్థి గురించి ఆయన చెప్పుకొచ్చారు. ఇప్పుడు వైఎస్ జగన్ నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం కూడా కైలాష్ సత్యార్థిని స్ఫూర్తిగా తీసుకుని చిన్నారుల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళా శిశు సంక్షేమం రూ. 4,382 కోట్లు బడ్జెట్ కేటాయించిన విషయం తెలిసిందే.

## విజయోత్సాహంతో గుజరాత్ రోడ్‌షోలో మోదీ

న్యూఢిల్లీ: నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ విజయబావుటా ఎగురవేసిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో శుక్రవారం జరిగిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. పుష్పాలంకృతమైన ఓపెన్ కార్‌లో మోదీ ప్రజలకు విక్టరీ సంకేతం చూపిస్తూ ముందుకు సాగారు. విమానాశ్రయం నుంచి గాంధీనగర్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం ‘కమలం’ వరకూ సుమారు 10 కిలోమీటర్లు రోడ్ షో తీశారు. మోదీకి అభినందనలు తెలిపేందుకు ప్రజలు రోడ్లకు ఇరువైపులా బారులు తీరారు. బీజేపీ కార్యకర్తలు ‘జై శ్రీరామ్’, ‘భారత్ మాతా కీ జై’ నినాదాలు హోరెత్తించారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సీఆర్ పాటిల్ సైతం మోదీతో పాటు ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు.



## కీవ్‌ను చుట్టుముడుతున్న రష్యా..

### మరింత చేరువగా బలగాలు



కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్ దిశగా కదులుతున్న రష్యా సేనలు మరింత చేరువయ్యాయి. గడిచిన 24 గంటల్లో రష్యా బలగాలు కీవ్ దిశగా అయిదు కిలోమీటర్లు ముందుకు కదిలినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. రష్యా సైన్యం భారీ కాన్వాయ్‌తో కీవ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీవ్ శత్రుదుర్భేధ్యంగా మారింది. రష్యా సేనల్ని అడ్డుకునేందుకు ఉక్రెయిన్ ఆర్మీతో పాటు నగర ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు. వాయవ్య దిశ నుంచి కీవ్‌కు వస్తున్న రష్యా దళాలు మరో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అమెరికా అధికారులు చెప్పారు. ఇక ఈశాన్య దిశ నుంచి వస్తున్న రష్యా బలగాలు కీవ్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తర ప్రాంత నగరం చెర్నిహివ్ ప్రస్తుతం ఒంటరి అయినట్లు చెప్పారు. ఉక్రెయిన్‌పై దాడి మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకు రష్యా 775 మిస్సైళ్లను ఫైర్ చేసినట్లు అమెరికా చెప్పింది. ఆ మిస్సైళ్లలో అన్ని రకాలు ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణ పౌరులే ఆయుధాలతో కీవ్ నగరాన్ని శత్రుదుర్భేద్యంగా మార్చినట్లు కీవ్ మేయర్ తెలిపారు.

## గత ప్రభుత్వం చేతకాని తనం వల్లే పోలవరం ఆలస్యం

### : మంత్రి అనిల్‌కుమార్



అమరావతి మార్చ్ 11 గత టీడీపీ ప్రభుత్వం చేతకాని తనం వల్లే పోలవరం ఆలస్యమవుతోందని జల వనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో ఒక్క పునరావాస కాలనీ? నైనా నిర్మించారా? ఒక్క కుటుంబానికైనా పునరావాసం కల్పించారా? అని నిలదీశారు. పోలవరం డ్యామ్ ఎత్తు అంగుళం కూడా తగ్గించడం లేదని, కావాలంటే టేపు తెచ్చుకుని కొలుచుకోవచ్చునని సవాల్ విసిరారు. గురువారం శాసనసభలో టీడీపీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ పోలవరం డ్యామ్ ఎత్తు తగ్గించే స్తున్నారనే అపోహలు రైతుల్లో నెలకొన్నాయని, నిర్మాణం ప్రశ్నార్థకంగా మా రిందన్నారు. దీనిపై మంత్రి మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..‘2014 నాటికే 32 శాతం పూర్తయిన ప్రాజెక్టులో ఆ తర్వాత మూడేళ్లు తట్టెడు మట్టి కూ డా వేయలేదు.

2017 ఫిబ్రవరిలో 50 వేల ఇళ్లను తరలిస్తే సరిపోతుందని కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. ఆ తర్వాత 90 వేలకు పెంచారు. అప్పుడే లక్ష ఇళ్లను తరలించాలని కేంద్రానికి నివే దించి ఉంటే ఇప్పుడీ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. డ్యామ్ కట్టిన తర్వాత ఒకేసారి పూర్తిస్థాయి నీళ్లు నిలబెట్టరు. దానికో ప్రొటోకాల్ ఉంటుంది. ముందుగా మూడింట ఒక వంతు, ఆ తర్వాత 10 శాతం చొప్పున పెంచుకుంటూ వెళ్లి 190 టీఎంసీల స్థాయి కి పెంచుతాం.


VISION BHARATH REPORTER
విభారె తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న “విభారె” తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
MOBILE: 9494498787,9440232308.

# సంపాదకీయం

శనివారం 12 మార్చి 2022

## తెరపైకి వన్ నేషన్ వన్ ఎలక్షన్

ఎన్నికల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నప్పుడు అందులో జమిలి ఎన్నికల అంశం తప్పకుండా వస్తున్నది. ఇటీవలి కాలంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై చర్చ పెరుగుతున్నది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహా కేంద్రం ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్లదీనిపై మాట్లాడటంతో జమిలి ఎన్నికల అంశం ప్రాధాన్యతను నిలబెట్టుకుంటున్నది. తాజాగా, మరోమారు ప్రస్తుత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సుశీల్ చంద్ర మాట్లాడారు.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ స్వాగతించదగియన్ సూచన అన్నారు. ఒకే సారి ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సిద్దంగా ఉందని చెప్పారు. ఆ విధంగా, ఓట్ల లెక్కింపు నడుమ వన్ నేషన్ వన్ ఎలక్షన్ చర్చకకు సీఈఓ తెర తీశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైన నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర పలు అంశాలపై స్పందించారు.సంధర్భంగా సీఈసీ వన్ నేషన్ వన్ ఎలక్షన్' సూచనకు సానుకూలంగా స్పందించారు. “ఇది మంచి సూచన. అయితే దీనికి రాజ్యాంగంలో మార్పు అవసరం” అని అన్నారు అంతే కాదు, చట్ట సవరణ సాధ్యమైతే, అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఎన్నికల సంఘం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని అన్నారు.ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నిజానికి గతంలోనూ కేంద్ర ఎన్నికల సంఘం వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనను స్వాగతించింది. అయితే, ఒకే సారి ఎన్నికలు నిర్వహించేందుకుకు ఎన్నిక సంఘం సిద్దంగా ఉందని సీఈసీ చెప్పడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందా అనే ప్రశ్న తలెత్తుతోందని పరిశీలకులు అంటున్నారు. ఇక ఈవీఎం ట్యాంపరింగ్ ఆరోపణలపైనా సీఈసీ స్పందించారు. ఈవీఎం ట్యాంపరింగ్ అనే సమస్యే లేదని చెప్పారు. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలమ లేదా వ్యవహరించదని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని ఎన్నికలు ఒకే సారి జరగాలని భావిస్తే.. అది మంచి సూచనే అని అభిప్రాయపడ్డారు. కానీ, ఈ నిర్ణయం తీసుకోవాలంటే.. అందుకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణ చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈ జమిలి ఎన్నికలపై పార్లమెంటులో నిర్ణయం జరగాల్సి ఉంటుందని తెలిపారు. దేశంలోని సగం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకసారి.. మిగతా సగం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరోసారి నిర్వహించాలా?అనే దానిపై పార్లమెంటులోనే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అయితే, ఎన్నికల సంఘం మాత్రం అన్ని ఎలక్షన్స్‌ను ఏకకాలంలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నదని, అన్నింటికి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించే సమర్థతను కలిగి ఉన్నదని వివరించారు. ఇటీవలే జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల గురించీ మాట్లాడారు. ఆ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలు చేసినప్పుడు తాము కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ర్యాలీలు, పాదయాత్రలను నిషేధించాల్సి వచ్చిందని వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పుడు థర్డ్ వేవ్ గురించి ఎవరికీ తెలియదని అన్నారు. కానీ, డిసెంబర్ చివర్లో ఒమిక్రాన్ వేరియంట్ వేగంగా వ్యాపించడం మొదలైందని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో టీకా పంపిణీ ఇంకా చాలా వెనుకబడి ఉన్నదని, అందుకే భౌతిక ర్యాలీలు, రోడ్ షోలను నిషేధించామని చెప్పారు. కేవలం డిజిటల్ ర్యాలీలకే అనుమతి ఇచ్చామని, డోర్ టు డోర్ ప్రచారానికి అనుమతులు ఇచ్చినా ప్రచారకర్తల సంఖ్యపైనా నిబంధనలు విధించామని తెలిపారు. తమ నిర్ణయాన్ని గౌరవించి పాటించిన రాజకీయ పార్టీలు, వోటర్లు అందరికీ ధన్యవాదాలు అని సీఈసీ సుశీల్ చంద్ర పేర్కొన్నారు.గతంలోనూ కేంద్ర ప్రభుత్వం ఈ జమిలి ఎన్నికలపై పార్లమెంటులోనే ప్రకటన చేసింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరగడం వల్ల నిర్వహణ వ్యయం భారీగా ఉంటున్నదని, వాటిని కలిపి ఒకే సారి నిర్వహిస్తే ఈ వ్యయం తగ్గించవచ్చని పేర్కొంది. ఇప్పటికే పార్లమెంటరీ స్థాయి సంఘం కూడా ఈ మేరకు సిఫారసులు చేసిందని గతేడాది కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంటులో వెల్లడించారు. అంతకు ముందే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా ఈ అంశంపై తన వైఖరిని స్పష్టం చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను కేవలం మాటలకు పరిమితం చేయలేమని, ఇది దేశానికి ఎంతో అవసరం అని అన్నారు. దీనిపై నీతి ఆయోగ్ నివేదిక సిద్ధం చేసింది. లా కమిషన్ కూడా అభిప్రాయ సేకరణ పూర్తి చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం మాజీ చీఫ్ కమిషన్ సునీల్ అరోరా కూడా సానుకూలంగానే స్పందించారు.

# టార్గెట్ జగన్....

విజయవాడ, మార్చి 11,జనసేన పార్టీ ఆవిర్భావ సభకు పోలీసులు అనుమతి ఇచ్చారు. దీంతో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామ సమీపంలో ఆ పార్టీ ఆవిర్భావ సభ వేడుకకు రంగం సిద్ధమవుతోంది. అయితే ఈ జనసేన పార్టీ ఆవిర్భావ సభ వేదికపై నుంచి జనసేనాని పవన్ కల్యాణ్.. ఏం మాట్లాడతారు.. ఎవరిని టార్గెట్ చేస్తారనే చర్చ అయితే అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో రచ్చ రచ్చగా వైరల్ అవుతోంది. గతేడాద రిపబ్లిక్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఫంక్షన్ సందర్భంగా జగన్ ప్రభుత్వాన్ని పవన్ టార్గెట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నటుడు పోసాని, అనంతరం కొడాలి నాని, పేర్ని నాని ఎక్స్ ట్రా ఎక్స్ ట్రా మంత్రులంతా రంగంలోకి దిగి.. పవన్‌పై విమర్శలు గుప్పించారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరి 21వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో మత్స్యకార సభ జరిగింది. ఈ సభలో కూడా సీఎం జగన్ వ్యవహార శైలిపై పవన్ కల్యాణ్ పలు పంచ్‌లు విసిరిన సంగతి తెలిసిందే.అయితే తాజాగా జరగనున్న ఈ ఆవిర్భావ సభ వేదికపై నుంచి మళ్లీ సీఎం జగన్‌ను పవన్ కల్యాణ్ టార్గెట్‌గా చేసుకునే అవకాశం లేకపోలేదని సమాచారం. గతంలో ఓ సారి మంగళగిరిలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ నుంచి నాటి టీడీపీ ప్రభుత్వాన్ని పవన్ కల్యాణ్ టార్గెట్‌గా విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అదే విధంగా.. అదే స్టైల్‌లో ఈ సభ వేదిక ద్వారా జగన్ ప్రభుత్వాన్ని పవన్ కల్యాణ్.. చీల్చి చెండాడతారని తెలుస్తోంది. సరైన సమయంలో సరైన వేదిక మీద నుంచి తన ప్రత్యర్థులను తన మాటల తూటాలతో గురి చూసి కొట్టడంలో పవన్ కల్యాణ్ ముందుంటారని ఆయన ఫ్యాన్సే చెబుతోంటారు. జగన్ పరిపాలనలో లోటు పాట్లు చాలానే ఉన్నాయి. సీఎం కాకముందు వైయస్ జగన్ సొంత బాబాయి వైయస్ వివేకా హత్య నుంచి నిన్న మొన్నటి వరకు అంటే సీఎం జగన్ బావా, వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల భర్త బ్రదర్ అనిల్.. విజయవాడలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, క్రిస్టియన్లు, ముస్లిం, మైనారిటీలతో భేటీ వరకు అన్ని విషయాల్లో కొన్నింటిని అంటే .. మూడు రాజధాలు, రాజధాని అమరావతి, డీజీపీ సవాంగ్ బదిలీ, పీఆర్సీపై ప్రభుత్వ ఉద్యోగులు చలో విజయవాడ.. తదితర కీలక అంశాలను పవన్ కల్యాణ్ ఎంచుకుని.. మరీ జగన్ పార్టీని టార్గెట్ చేస్తారనే ప్రచారం కూడా జోరుగా నడుస్తోంది. అలాగే సీఎం జగన్‌తోపాటు ఆయన కేబినెట్ మంత్రుల ప్రతిభాపాటవాలను కూడా పవన్ ఈ సందర్భంగా వెలికి తీస్తారనే టాక్ కూడా నడుస్తోంది. ఈ సారి పవర్ స్టార్ స్పీచ్.. చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందనే టాక్ అయితే జనసేన పార్టీలో హాట్ హాట్‌గా నడుస్తోంది. అంతేకాదు.. జగన్ మూడేళ్ల పాలనపై పవన్ చేసే రివ్యూ ఈ స్పీచ్ ఇది.. అన్న ఆశ్చర్య పోనక్కర్లేదనే చర్చ కూడా పవర్ స్టార్ ఫ్యాన్స్‌లో నడుస్తోంది. మార్చి 14వ తేదీ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరపాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ సభ ఏర్పాట్లను ఆ పార్టీ కీలక నేత నాదెండ్ల మనోహర్ స్వయంగా పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ నిర్వహణకు జనసేన నేతలు ఫిబ్రవరి 28న ఎస్పీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. కానీ సభ అనుమతికి తీవ్ర జాప్యం జరగడంతో.. జనసేన నేతలు ఒకానొక సందర్భంలో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు అనుమతి ఇవ్వక పోవడంపై నాదెండ్ల మనోహర్ సందేహం వ్యక్తం చేశారు. ఈ సభకు అనుమతి ఇవ్వకుండా జగన్ ప్రభుత్వమే అడ్డంకులు సృష్టిస్తోందంటూ ఆయన ఆరోపణలు సైతం గుప్పించారు. ఆ దశలో ఈ సభ అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయించాలని నాదెండ్ల మనోహర్ నిర్ణయించారు. ఈ విషయం తెలుసుకుని.. మరో సారి హైకోర్టుతో మొట్టికాయలు ఎందుకనో ఏమో ఈ సభకు కొవిడ్ షరతులతో అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. జనసేనాని పవన్ కల్యాణ్.. జగన్ పార్టీకి పంటికింద రాయిలా తయారయ్యాడనే చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో చాలా కాలంగా నడుస్తోంది. ఆ క్రమంలోనే నాటి నుంచి నేటి వరకు పవర్ స్టార్‌ను టార్గెట్‌గా చేసుకుని సీఎం జగన్ ఏదో ఓ విధంగా ఆయనకు అడ్డంకులు సృష్టిస్తున్నారన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ జగన్ మెండి అయితే.. పవన్ కల్యాణ్ జగ మొండి అన్న సంగతి కూడా అందరికీ తెలిసిందే. సీఎం జగన్‌పై నేరుగా విమర్శలు చేయగల సత్తా ఉన్న ఒకే ఒక్కడు పవన్ కల్యాణ్ అనే టాక్ టాలీవుడ్‌లో సైతం గట్టిగానే ఉంది. ఈ నేపథ్యంలోనే పవన్ నటించిన వకీల్ సాబ్ సినిమా విడుదల నాటి నుంచి.. తాజాగా పవన్ నటించిన భీమ్లా నాయక్ చిత్రం విడుదల వరకు చోటు చేసుకున్న పరిణామాలన్నీ అందరికీ తెలిసినవే. అయితే సినిమా టికెట్ల ధరల పెంపుపై టాలీవుడ్‌లోని పలువురు ప్రముఖులు..

సీఎం జగన్‌ను కలిసి విన్నవించారు. కానీ సినిమా టికెట్ల ధరలు పెంపునకు సంబంధించిన జీవోలు ఆ వెంటనే సీఎం జగన్ విడుదల చేయకపోవడం గమనార్హం. కానీ సినిమా టికెట్ల ధరల పెంపునకు సంబంధించిన జీవోను చాలా రోజుల క్రితమే సీఎం జగన్ సవరించారని.. కానీ పవన్ సినిమా విడుదల తర్వాతనే ఈ జీవోను బయటకు వదిలారనే టాక్ అయితే అమరావతిలో వైరల్ అవుతోంది. ఈ విషయం పవన్ కల్యాణ్‌కు ముందే తెలుసునని.. తన సినిమా విడుదల అయితేనే కానీ.. సినిమా టికెట్ల ధరల పెంపు జీవో విడుదల కాదని ఆయనే స్వయంగా తన ముఖ్యులతో చెప్పారనే టాక్ కూడా ఫిలింనగర్‌లో చక్కెర్లు కొడుతోంది. అ క్రమంలోనే పవన్ అన్నిటికీ సిద్ధపడి... భీమ్లా నాయిక్ సినిమా విడుదల చేయించారని సమాచారం. అంతేకాకుండా తన భీమ్లా నాయక్ సినిమా వల్ల మీకు ఏమైనా ఆర్థిక సమస్యలు ఎదురైనా.. మీకు అండగా నిలబడేందుకు తాను సిద్ధమని పంపిణిదారులతో పవన్ కల్యాణ్ స్వయంగా చెప్పి.. వారికి భరోసా ఇచ్చారని తెలుస్తోంది. ఇంత జరిగిన తర్వాత పవన్ కల్యాణ్.. ఉరుకుంటాడా. ఆయన తిక్కకు ఓ లెక్క ఉంది. ఆ లెక్క ఎంత అనేది.. ఈ ఆవిర్భావ సభ సాక్షిగా సీఎం జగన్‌కు తెలుస్తోంది అనే టాక్ అయితే పవన్ ఫ్యాన్స్‌లో గట్టిగా నడుస్తోంది.

# రసవత్తరంగా వెంకటగిరి రాజకీయం

నెల్లూరు, మార్చి 11, ఆ నియోజకవర్గం టీడీపీలో సీటు కోసం పావులు కదిపేవారు ఎక్కువయ్యారా? నేతల మధ్య పోటీ పెరిగిందా? మాజీ ఎమ్మెల్యే అందుబాటులో ఉండటం లేదని కొత్త నాయకుడు కావాలంటున్నారట కార్యకర్తలు. దీంతో కొత్తవాళ్లు ఎంట్రీ ఇస్తున్నట్టు సమాచారం. ఆ పోటీకాస్తా రసవత్తరంగా మారిపోయింది. నెల్లూరు జిల్లా వెంకటగిరిలో టీడీపీకి బలం ఉన్నప్పటికీ సరైన నేత లేక తీవ్ర అసంతృప్తిలో ఉంది కేడర్. 2004, 2009లో ఎమ్మెల్యేగా పనిచేసిన కురుగొండ్ల రామకృష్ణ 2019లో వైసీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చేతిలో ఓడిపోయారు. అప్పటినుంచి టీడీపీ కార్యకలపాలకంటే సొంత వ్యాపారానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారట రామకృష్ణ. దీంతో కొందరు టీడీపీ నేతలు వైసీపీతో టచ్‌లోకి వెళ్లారు. ఇది కేడర్‌కు మరింత అసంతృప్తి తీసుకొచ్చింవెంకటగిరిలో టీడీపీ ఐదుసార్లు గెలిచింది. పార్టీ కోసం కార్యకర్తలు కష్టపడుతున్నా.. నేతలతో సఖ్యత లేదు. దీంతో సైకిల్ పార్టీ బలహీనపడుతోంది. గత ఎన్నికల్లోనూ సేమ్ సీన్. మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ వైఖరి వల్లే టీడీపీ ఓడిపోయిందని చెబుతున్నారట కార్యకర్తలు. నియోజకవర్గంలో గట్టి పట్టున్న, కీలకమైన వెంకటగిరి రాజాలు.. రామకృష్ణ తీరు నచ్చకే టీడీపీకి దూరమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఇది పార్టీకి పెద్ద దెబ్బ అని కేడర్ వాపోతుంది.ఇంత జరిగినా టీడీపీ బలోపేతానికి కృషి చేయాల్సిన రామకృష్ణ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేడర్ మండిపడుతోంది. వైసీపీ నుంచి గెలిచిన మాజీ మంత్రి ఆనం రామనారయణరెడ్డి పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఏం చేయలేకపోతున్నా అని ఆయన ఓపెన్‌గానే కామెంట్స్ చేస్తున్నారు. జిల్లాలోని మంత్రులు తనకు సహకరించకే వెంకటగిరి అభివృద్ధిలో వెనకపడుతోందని.. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేదని పలు సందర్భాలలో ఆనం ఆరోపించారు. ఈ అంశాన్ని రాజకీయంగా టీడీపీ సద్వినియోగం చేసుకోవడం లేదన్నది కార్యకర్తల మాట.ఇదే నియోజకవర్గానికి చెందిన నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డికి కేబినెట్ హోదా ఉన్న పదవి ఇవ్వడంతో వెంకటగిరిలో వైసీపీ రెండు వర్గాలుగా వ్యవహరిస్తోంది. ఎవరికి మద్దతిస్తే ఏమౌతుందో తెలియక సతమతం అవుతోంది అధికారపార్టీ కేడర్. అలాంటి వారిని ఆకర్షించడంలో రామకృష్ణ వైఫల్యం చెందినట్టు స్థానిక టీడీపీ వర్గాల వాదన. ఈ విషయాలను పార్టీ సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడంతో రామకృష్ణను తప్పించి బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని భావిస్తున్నారట.బీసీలు అధికంగా ఉన్న నియోజకవర్గం కావడంతో .. ఆ వర్గం నేతలు కొత్త వ్యూహాలతో వస్తున్నారు. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. ఇప్పటి నుంచే లాబీయింగ్ చేస్తున్నారట. ఇలా రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. కురుగొండ్లను మారుస్తారో లేదో తెలియదు కానీ.. కొత్త కొత్త నేతలు.. వారి పేర్లు వెంకటగిరిలో హల్‌చల్ చేస్తున్నాయి. ఇది తెలిసో ఏమో ఎప్పుడో ఒకసారి కనిపించే మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ తరచూ రావడం మొదలుపెట్టారట. మరి.. కేడర్‌ను ఛార్జ్ చేయడానికి ఎవరిని ఇంఛార్జ్‌గా పెట్టి అభ్యర్థిని చేస్తారో చూడాలి.

# కొత్త పొత్తు కోసం సైకిల్ వ్యూహాలు

విజయవాడ, మార్చి 11, టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయంగా ఎప్పటికప్పుడు అవసరాలకు తగ్గట్టుగా స్ట్రాటజీలు మార్చడంలో ధిట్ట అని చెప్పొచ్చు. అసలు రాజకీయంగా బలపడటానికి బాబు ఎలాంటి నిర్ణయమైన తీసుకుంటారు..అలాగే రాజకీయంగా ఎవరితోనైనా జట్టు కట్టడానికి వెనుకడారు..అంటే అధికారంలోకి రావడం కోసం ఏదైనా చేస్తారని చెప్పొచ్చు. ఆఖరికి బద్ధశత్రువైన కాంగ్రెస్‌తో సైతం బాబు పొత్తు పెట్టుకున్నారు?కానీ ఆ పొత్తు విఫలమైన విషయం తెలిసిందే..సరే పొత్తు విఫలమన సరే పొత్తు పెట్టుకోకుండా బాబు మాత్రం ఉండరు?ఇప్పుడు ఏపీలో నెక్స్ట్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా బాబు ముందుకెళుతున్నారు.నెక్స్ట్ జగన్‌కు చెక్ పెట్టాలంటే..ఖచ్చితంగా బాబుకు పవన్ కల్యాణ్ సపోర్ట్ కావాలనే చెప్పొచ్చు?అందుకే ఆయన, పవన్‌తో కలిసి ముందుకెళ్ళేందుకు చూస్తున్నారు..పవన్‌ని కలుపుకుంటేనే జగన్‌కు చెక్ పెట్టగలమని భావిస్తున్నారు.. అందుకే చాలా కాలం నుంచి పవన్‌తో పొత్తు కోసం బాబు ట్రై చేస్తున్నారు.అటు పవన్ సైతం బాబుతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారు..కాకపోతే పవన్, బీజేపీతో కలిసి ఉన్నారు?అలాంటప్పుడు బాబు, బీజేపీ-జనసేనలతో పొత్తు పెట్టుకోవాలి. కానీ బీజేపీ మాత్రం బాబుతో కలిసేందుకు ఇష్టపడటం లేదు. ఇటు టీడీపీ శ్రేణులు సైతం బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా లేరు..అసలు బీజేపీ అంటేనే తమ్ముళ్ళు ఫైర్ అయిపోతున్నారు. అంటే బీజేపీతో టీడీపీతో పొత్తు ఉండదని తెలుస్తోంది.అయితే జనసేనతో మాత్రం ఖచ్చితంగా ముందుకెళ్లాలని బాబు భావిస్తున్నారు?ఇక బీజేపీతో పొత్తు ఉండదు కాబట్టి?బాబు కమ్యూనిస్టులతో కలిసి ముందుకెళ్ళేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఏపీలో బీజేపీతో పోలిస్తే కమ్యూనిస్టులకే కాస్త బలం ఎక్కువ ఉంది?కాబట్టి వారితోనే కలిసి ముందుకెళితే బెటర్ అని అనుకుంటున్నారు. అందుకే బాబు కొత్త పొత్తు దిశగా వ్యూహం రచించారని తెలుస్తోంది. అంటే జనసేన-కమ్యూనిస్టులతో నెక్స్ట్ ఎన్నికల బరిలో నిలవాలనేది బాబు ప్రయత్నం. అయితే ఈ పొత్తు సక్సెస్ అవుతుందా? లేదా? అనేది చెప్పలేం?అలాగే పొత్తు కుదురుతుందో లేదో కూడా చెప్పలేం?కానీ బాబు ఆ దిశగానే ముందుకెళుతున్నారని అర్థమవుతుంది. చూడాలి మరి బాబు పొత్తు రాజకీయాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయో.

# సీఎం కేసీఆర్‌కు వారం రోజుల పాటు విశ్రాంతి అవసరం : యశోద వైద్యులు



హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఎలాంటి గుండె సంబంధిత సమస్యలు లేవని యశోద ఆస్పత్రి వైద్యులు ఫిజీషియన్ ఎంవీ రావు, కార్డియాలజిస్ట్ ప్రమోద్ కుమార్ స్పష్టం చేశారు. పలు రకాల వైద్య పరీక్షల అనంతరం కేసీఆర్‌కు సర్వైకల్ స్పాండిలోసిస్ అని నిర్ధారించామని వారు పేర్కొన్నారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని ముఖ్యమంత్రికి సూచించామని వైద్యులు తెలిపారు.కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం యశోద వైద్యులు మీడియాతో మాట్లాడారు. గత రెండు రోజుల నుంచి వీక్‌గా ఉన్నానని తెలిపినట్లు డాక్టర్ విషు రెడ్డి పేర్కొన్నారు. ఎడమ చేయి నొప్పిగా ఉందని చెప్పారు. హాస్పిటల్‌కు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించాం. దీంతో కేసీఆర్ యశోదకు వచ్చారు. ఫిజీషియన్ డాక్టర్ ఎంవీ రావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రమోద్ రావు కలిసి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారని డాక్టర్ విషు రెడ్డి (చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, యశోద హాస్పిటల్ ) తెలిపారు.గత రెండు రోజుల నుంచి అలసటగా ఉన్నట్లు మాకు చెప్పారు. ఇవాళ ఉదయం ఎడమ చేయి నొప్పిగా ఉందని చెప్తే ప్రగతి భవన్‌కు వెళ్లి పరిశీలించాం. మా సూచన మేరకు ఆస్పత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. యాంజియోగ్రామ్ పరీక్షలు నిర్వహించాం. ఎలాంటి బ్లాక్స్ లేవని తేలింది. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు. అలాగే ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు కూడా నిర్వహించాం. హార్ట్ ఫంక్షన్ కూడా బాగుంది. హార్ట్‌కు సంబంధించిన రక్త పరీక్షలు కూడా నిర్వహించాం. ఆ రిపోర్ట్స్ కూడా నార్మల్‌గానే ఉన్నాయి. గుండెకు సంబంధించి ఎలాంటి సమస్య లేకపోవడంతో.. ఎడమ చేయి నొప్పి ఎందుకు వచ్చిందనే విషయం తెలుసుకునేందుకు మెడకు, బ్రెయిన్‌కు సంబంధించి ఎంఆర్ఐ టెస్టులు కూడా చేశాం. ? కార్డియాలజిస్ట్ ప్రమోద్ కుమార్‌కేసీఆర్ ఉదయం 8 గంటలకు ఫోన్ చేసి నీరసంగా ఉందని తెలిపారు. ఎడమ చేయి లాగుతుందని చెప్పారు. దీంతో నేను, ప్రమోద్ రావు ప్రగతి భవన్‌కు వెళ్లి కేసీఆర్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నాం. ప్రివెంటివ్ చెకప్‌లో భాగంగా ఆస్పత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించాం. యాంజియోగ్రామ్ పరీక్షల తర్వాత బ్రెయిన్, స్పైన్‌కు సంబంధించి ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించాం.

# రోజాకు పోటీగా వాణి విశ్వనాధ్



తిరుపతి, మార్చి 11, (న్యూస్ పల్స్)టాలీవుడ్ సీనియర్ నటి వాణి విశ్వనాథ్.. మరోసారి రాజకీయాల పట్ల ఆసక్తిని తన అభిమానులకు స్పష్టం చేసారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి ఎంట్రీ తప్పదని.. తాను చిత్తూరు జిల్లా నగరి నుంచే ఎన్నికల బరిలో దిగనున్నానని చెప్పారు. ప్రజాసేవ కోసం నగరి నుంచి పోటీ చేయడం తథ్యమని ప్రకటించారు. ఏ పార్టీ నుంచి తాను పోటీ చేస్తానన్నదానిపై స్పష్టత లేకపోయినా? నగరి నుంచి బరిలో దిగుతానని అభిమానులకు తేల్చి చెప్పేసారు. నగరిలో వేలాదిమంది అభిమానులు, అధిక సంఖ్యలో మహిళల ఆదరణ తనకుందని అభిప్రాయం తో ఉన్న రాజకీయంగా తన అభిమానులకు జరిగిన అన్యాయాన్ని చూసి సహించలేక పోతున్నానంటోంది. నగరి 1వ వార్డులోని శ్యామలమ్మ గుడి వద్ద స్థానిక మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు.నగరితో తన కుటుంబానికి అనుబంధం ఉందని.. తన అమ్మమ్మ నర్సుగా పని చేసిందని వాణి విశ్వనాథ్ గుర్తు చేసుకున్నారు. తమిళ సంస్కృతి ఉన్న నగరి నుంచి తాను ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. ప్రస్తుతం ఏ పార్టీ అన్నది చెప్పని వాణి విశ్వనాథ్.. తాను ఇండిపెండెంట్ గా పోటీ కైనా సిద్ధమంటూ రానున్న ఎన్నికల్లో పోటీకి కొసమెరుపును ఇచ్చారు. అయితే ఇప్పటికే నటి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరి నుంచే వాణి విశ్వనాథ్ కూడా పోటీ లో ఉంటానడంతో రానున్న ఎన్నికల్లో నగరి రాజకీయానికి మరింత సినీ గ్లామర్ తొడుకానుందన్న చర్చ నడుస్తోంది.

# మళ్లీ ముందస్తు ఎన్నికలు..?

విజయవాడ, మార్చి 11, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఇది కొత్తేమీ కాదు. తాను ప్రతిపక్షంలో ఉండగా ముందస్తు ఎన్నికలను ఊహిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం నిర్ణీత సమయం మేరకే ఎన్నికలు జరుగుతాయని చెబుతారు. క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపేందుకే ఆయన తరచూ ఈ ప్రయత్నం చేస్తుంటారు. ఆయన ఎప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా ముందస్తు ఎన్నికలు రావడం ఖాయమని చెబుతారు. 2014 ఎన్నికల తర్వాత టీడీపీ విజయం సాధించినా జమిలీ ఎన్నికలు వస్తాయన్న ప్రచారాన్ని చంద్రబాబు స్వయంగా ఖండించారు. ప్రజలు తమకు ఐదేళ్లు పరిమితితో ఎన్నుకున్నారని, ముందస్తుగా ఎన్నికలకు ఎందుకు వెళతామని చంద్రబాబు ప్రశ్నించారు. కానీ అదే లాజిక్కు మాత్రం అవతల పార్టీ నేతలకు వర్తించదేమో. చంద్రబాబు పార్టీ 2019 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయిన తర్వాత 175 నియజకవర్గాల్లో పార్టీ క్యాడర్ డీలా పడింది. మరోవైపు జగన్ ప్రభుత్వం పెట్టే కేసులు భరించలేక జెండా పట్టుకుని బయటకు రావడానికి కార్యకర్తలు భయపడే పరిస్థితికి వచ్చారు. అందుకే ఆయన ఎన్నికల ఫలితాలు వచ్చిన ఏడాది నుంచే జమిలి ఎన్నికలంటూ ప్రచారం మొదలుపెట్టారు. ఢిల్లీ నుంచి చంద్రబాబుకు ఖచ్చితమైన సమాచారం ఉందని ఆయన అనుకూల మీడియా ద్వారా ప్రజల్లోకి, పార్టీ క్యాడర్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే జమిలి ఎన్నికలు రాలేదు కదా? చంద్రబాబు ఊహించినట్లు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ క్యాడర్ లో ఏమాత్రం చురుకుదనం పెరగలేదు. స్థానికసంస్థలు వైసీపీ ఊడ్చేసి వెళ్లిపోయింది. తాజాగా చంద్రబాబు మరోసారి ముందస్తు ఎన్నికలకు వస్తాయని చెబుతున్నారు. జగన్ మరో రెండేళ్లు వెయిట్ చేస్తే వ్యతిరేకత పెరుగుతుందని భావించి ముందుగానే ఎన్నికలకు వెళతారని చంద్రబాబు జోస్యం చెబుతున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని మడతెట్టేస్తామంటున్నారు. జగన్ కు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఇప్పటి వరకూ పాలనపైనే దృష్టి పెట్టిన జగన్ పార్టీపైన కూడా పెట్టాల్సిన అవసరం ఉంది. ఆయనకు ఈ రెండేళ్లు కీలకం. నిజంగా జగన్ పై వ్యతిరేకత ఉంటే దానిని తొలగించుకునేందుకు ఈ రెండళ్లు ప్రయత్నిస్తారు. అందుకే పార్లమెంటు ఎన్నికలతోనే జగన్ కూడా ఎన్నికలకు వెళతారు. చంద్రబాబు మాత్రం క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపేందుకు మాత్రం నెలకొసారి చంద్రబాబు ముందస్తు ఎన్నికలను తెరపైకి తెస్తారన్నది వాస్తవం.

# టీడీపీ నుంచి దగ్గుబాటి వారసుడు

ఒంగోలు, మార్చి 11, (న్యూస్ పల్స్)పర్చూరు పట్టు సడలిపోకుండా ఉండేందుకు వారసుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌ను రంగంలోకి దించుతారా? 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి దగ్గుబాటి హితేష్‌కు టిక్కెట్ కేటాయించేందుకు అధిష్టానం సుముఖంగా ఉన్నా అడ్డుతగిలిన అమెరికా పౌరసత్వం సమస్య? ప్రస్తుతం ఆ సమస్య లేకపోవడంతో పాటు వైసిపికి దగ్గుబాటి ఫ్యామిలీ దూరం కావడంతో ఇప్పుడు ఏ పార్టీ నుంచి పోటీ చేయాలన్న సందిగ్ధం? ఇటీవల సంక్రాంతికి పురందేశ్వరి సోదరుడు, టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్చూరులో సోదరి ఇంట్లో మూడురోజులు మకాం వేసి హడావిడి చేయడంతో టిడిపి టికెట్‌పై చీరాల నుంచి పోటీ చేస్తారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి? ఈసారైనా దగ్గుబాటి హితేష్ రాజకీయ ఆరంగ్రేట్రం టిడిపి నుంచి ప్రారంభమవుతుందా?రాజకీయాల్లో శాశ్వత శతృవులు, శాశ్వత మిత్రులు ఉండరు. నందమూరి, దగ్గుబాటి ఫ్యామిలీ ఎపిసోడ్ చూస్తే ఇలాగే అనిపిస్తుంది. ఎన్‌టిఆర్ పెద్ద అల్లుడు దగ్గుబాటి, చిన్న అల్లుడు నారా చంద్రబాబు మొదట ఎడమొహం పెడ మొహంగా ఉన్నా, తరువాత మామను గద్దె దింపడానికి కలిసారు. మళ్లీ ఆ పై విడిపోయారు. దగ్గుబాటి వెంకటేశ్వరావు, పురందేశ్వరి కాంగ్రెస్‌లో చేరారు? ఆ తరువాత క్రమంలో పురందేశ్వరి బిజెపిలో చేరి ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నారు? అయితే వెంకటేశ్వరరావు మాత్రం 2019 ఎన్నికలకు ముందు వైసిపిలో చేరి పర్చూరు నుంచి పోటీ చేసి తొలిసారి ఓడిపోయారు? తొలిసారి ఓటమి పాలయిన దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు వైసిపిలో సరైన ప్రాధాన్యం లేకపోవడంతో పాటు భార్య పురందేశ్వరి బిజెపిలో ఉంటూ వైసిపి పాలనపై తీవ్ర విమర్శలు చేయడం వెంకటేశ్వరరావుకు వైసిపిలో గడ్డు పరిస్థితులు తలెత్తేలా చేశారు? దీంతో దగ్గుబాటి వెంకటేశ్వరరావు వైసిపికి కూడా దూరమయ్యారు? రాజకీయాల్లో సైలెంట్ అయిపోయారు. 2009 ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి సోదరుడు నందమూరి బాలకృష్ణ టిడిపి తరపున ఎన్నికల ప్రచారానికి కారంచేడు వెళ్లి, అక్కడ అక్క-బావ ఇంటి ముందు తొడ కొట్టి సవాల్ విసిరారు? ప్రస్తుతం అక్క బిజెపిలో, తమ్ముడు టిడిపిలో వున్నారు. గత ఎన్నికల్లో బిజెపి నుంచి పురందేశ్వరికి పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు. పోటీ చేసిన చోట గెలుపు దక్కలేదు. దీంతో దగ్గుబాటి ఫ్యామిలీ నైరాశ్యంలో ఉన్నారు. ఇలాంటి సమయంలో పురందేశ్వరి సోదరుడు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంక్రాంతికి కారంచేడులోని అక్క పురందేశ్వరి ఇంటికి వచ్చారు. ముచ్చటగా మూడురోజులు అక్క, బావలతో సరదాగా గడిపారు. మేనల్లుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌తో సరదగా కబుర్లు చెప్పుకున్నారు? సాధారణంగా బాలకృష్ణ తన రెండో బావ చంద్రబాబు స్వగ్రామం కుప్పం వెళ్తారు. కానీ ఈసారి బాలయ్య కారంచేడు వచ్చారు? అంతా ఏదో కార్యార్ధి అయి వచ్చాడనుకుని గుసగుసలాడుకున్నారు? వైయస్ జగన్ ను ఎదుర్కోవడానికి వ్యతిరేక శక్తులు అన్నీ ఏకం కావాలనే ప్రయత్నాలు బలంగా ప్రారంభించడానికేనన్న ఊహాగానాలు వినిపించాయి?పర్చూరు నియోజకవర్గంలో గత ముప్పైఐదేళ్ళుగా తిరుగులేని నేతగా ఉన్న ఎన్టీఆర్ పెద్దల్లుడు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు ప్రస్తుత రాజకీయాలు మింగుడు పడలేదు?నిన్నటి వరకు ఓటమి ఎరుగని నేతగా ఉన్న దగ్గుబాటి 2019 ఎన్నికల్లో తొలిసారి ఓటమి చవి చూశారు. గత ఎన్నికలకు ముందు తన కొడుకు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌తో కలిసి వైసిపి పార్టీలో చేరారు. జూనియర్ దగ్గుబాటికి ఈసారి పర్చూరు నుంచి రాజకీయ ఆరంగ్రేట్రం చేసేందుకు ప్రయత్నించి చివరి నిమిషయంలో హితేష్ చెంచురామ్‌కు భారత పౌరసత్వం సమస్య రావడంతో మళ్ళీ తానే పర్చూరు నుంచి పోటీ చేయాల్చి వచ్చింది. అయితే అనూహ్యంగా ఈసారి దగ్డుబాటి పర్చూరులో ఓడిపోయారు. ఆ తరువాత క్రమంలో వైసిపికి దగ్గుబాటి గుడ్‌బై చెప్పేశారు? అయితే దగ్గుబాటి కుటుంబం రాజకీయ వారసుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌ను రాజకీయ ఆరంగేట్రం చేసేందుకు ఈసారి ఎన్నికలను వేదికగా చేసుకున్నారని చెప్పుకుంటున్నారు? వైసిపిలో మళ్ళీ అవకాశం వచ్చేలా లేదు? దీంతో టిడిపిలో పోటీ చేయాలంటే చంద్రబాబు ఆమోదం కావాలి? మరి చంద్రబాబు ఆమోదం కావాలంటే ఆయనకు, తనకు బావమరిది బాలకృష్ణ రంగంలోకి దిగితే బాగుంటుందన్న అభిప్రాయాలు నందమూరి కుటుంబంలో వినిపించాయట? అందుకే బాలకృష్ణ ఈసారి కారంచేడులోని తన అక్క, బావల ఇంటికి వచ్చి మేనల్లుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్ రాజకీయ ఆరంగేట్రంకు రంగం సిద్దం చేసినట్టు భావిస్తున్నారు? చీరాలలో టిడిపి బలహీనంగా ఉండటంతో అక్కడి నుంచి హితేష్‌ను పోటీ చేయించేందుకు పార్టీ అధిష్ఠానంతో బాలకృష్ణ మంతనాలు చేస్తున్నట్టు వినికిడి? అందుకు చంద్రబాబు, లోకేష్‌లు కూడా సుముఖంగానే ఉన్నట్టు చెప్పుకుంటున్నారు? దీంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చీరాల నుంచి టిడిపి టికెట్‌పై దగ్గుబాటి వారసుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది? ఇదే నిజమైతే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనడానికి ఇదే నిదర్శనం.

## శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుపతి, మార్చి 11, తిరుమల తిరుపతిలో కొలువైన కలి యుగం ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైభవం నిత్యకల్యాణం పచ్చ తోరణం అన్నట్లు ఉంటుంది. శ్రీవారిని భారీ సంఖ్యలో రోజూ భక్తులు దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో శ్రీవారి భక్తులకు అలెర్ట్.. తిరుమలలో ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు ఐదు రోజులపాటు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఆర్జిత సేవలను రద్దు చేసింది. స్వామివారి తెప్పోత్సవాల కారణంగా వర్చువల్ అర్జితసేవలైన సహస్రదీపాలంకార సేవను మార్చి 13, 14వ తేదీల్లో? మార్చి 15, 16, 17వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా కోరుతుంది.తెప్ప అనగా పడవ, ఓడ. ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాలను తమిళంలో 'తిరుపల్లి ఓడై తిరునాళ్', తెలుగులో 'తెప్ప తిరునాళ్లు అంటారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది.శ్రీ సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో "నీరాళి మండపాన్ని" నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి.తెప్పోత్సవాలను ఐదు రోజుల పాటు ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తారు. తొలిరోజు సాయంత్రం శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధుల ప్రదక్షిణంగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. ఇక చివరి మూడురోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## మార్చి 13 నుంచి 17వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

తిరుపతి తిరుమలలో మార్చి 13 నుంచి 17వ తేదీ వరకు ఐదు రోజులపాటు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్నాయి. తెప్ప అనగా పడవ, ఓడ. ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాలను తమిళంలో 'తిరుపల్లి ఓడై తిరునాళ్', తెలుగులో 'తెప్ప తిరునాళ్లు అంటారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది. శ్రీ సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో "నీరాళి మండపాన్ని" నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి. తెప్పోత్సవాలను ప్రతిరోజూ రాత్రి 7 నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తారు. తొలిరోజు సాయంత్రం శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధుల ప్రదక్షిణంగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. ఇక చివరి మూడురోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.

## అవేర్ సంస్థ ఆధ్వర్యంలో 6000 ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్ పంపిణీ

### ముఖ్య అతిథిగా రంపచోడవరం ఐటీడీఏ పివో ప్రవీణ్ ఆదిత్య

గోకవరం, మార్చి 11, (న్యూస్ పల్స్)అవేర్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు 6000 ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది.శుక్రవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించిన అంగనవాడి కేంద్రాలకు అవేర్ ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో బాలబాలికలకు ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్,పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ, ఏజెన్సీలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ తో పాటు అవేర్ పౌండేషన్ చిన్నపిల్లలకు న్యూట్రిషన్ కి సంబంధించిన పదార్థాలు ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ ద్వారా ప్రతిపాదనలు పంపడం జరిగిందని అన్నారు. అందుకు ముందుగా రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలలో బాల బాలికలకు 2000 ప్లేట్లు,2000 గ్లాసులు,2000 బౌల్స్ అవేర్ ఫౌండేషన్ చైర్మన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్ తీసుకున్న ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు ఉపయోగించాలని అంగన్వాడి సిడిపిఓ లను, సూపర్వైజర్ లను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. అదేవిధంగా ఏజెన్సీలోని వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెట్టాలని అందుకు ప్రతిపాదనలు సంబంధిత అధికారులు ఆవేర్ సంస్థకు పంపాలని అదేవిధంగా 5 ఐసీడీఎస్ ప్రాజెక్టులలో 2 ప్రాజెక్టులకు ఈ ప్లేట్లు గ్లాసులు బౌల్స్ రావడం జరిగిందని తెలిపారు. మిగతా మూడు ప్రాజెక్టులకు కూడా ఈ ప్లేట్లు గ్లాసులు బౌల్స్ ఏర్పాటు చేయాలన్నారు.. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం లో ఈ సంస్థ ద్వారా 50 బోర్లు ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషించారు. ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటుకు ఐటీడీఏ ద్వారా బోర్లు ఏర్పాటు చేయుటకు గతంలో తయారు చేసిన జాబితా సమర్పించిన యెడల పరిశీలించి బోర్డులు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని పివో తెలిపారు. కరోనా సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బెడ్ సీట్లు, శానిటేజర్లు, మాస్కులు, హేండ్ బ్లౌజులు, తదితర సామాగ్రి కష్టకాలంలో అందించినందుకు అవేర్ ఫౌండేషన్ చైర్మన్ కి ప్రాజెక్టు అధికారి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీలో 10 వేల మహిళలకు శానిటరి పాడ్స్ పై అవగాహన కల్పించి ఉచితంగా అందజేయడం జరిగిందని అన్నారు..ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నీలావేణి, అవేర్ సంస్థ మేనేజర్ ఎం. ఉదయ శ్రీనివాస్, గొర్లె భవాని శంకర్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే జోన్ కు లేని కేటాయింపులు

విశాఖపట్టణం మార్చి 11, (న్యూస్ పల్స్)ఏపీకి సంబంధించి విభజన హామీల అమలులో హంగు ఆర్భాటాలే గానీ నిధులు మాత్రం ఇవ్వడం లేదు కేంద్రం. విశాఖ కేంద్రంగా ఏర్పాటు కానున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ నిమిత్తం ఇప్పటి వరకు నయాపైసా ఖర్చు పెట్టలేదు కేంద్రం.సౌత్ కోస్ట్ రైల్వే జోనుకు కేంద్రం కేటాయింపులు.. నిధుల విడుదల.. ఖర్చుల వివరాలను వెల్లడించింది కేంద్ర రైల్వే శాఖ.సామాజిక కార్యకర్త దాఖలు చేసిన ఆర్టీఐ అర్జీకి రిప్లై ఇచ్చింది కేంద్రం. 2020-21 బడ్జెట్టులో విశాఖ జోన్, రాయగఢ డివిజన్ ఏర్పాటు నిమిత్తం రూ. 170 కోట్ల కేటాయింపులు జరిపినట్టు తెలిపింది. 2020-21, 2021-22, 2022-23 సంవత్సరాల్లో వరుసగా రూ. 3 కోట్లు, రూ. 40 లక్షలు, రూ. 40 లక్షలు నిధుల విడుదల చేసింది. ఇప్పటి వరకు విశాఖ జోన్, రాయగఢ డివిజన్ నిమిత్తం నయా పైసా ఖర్చు పెట్టలేదని స్పష్టం చేసింది కేంద్రం. సౌత్ కోస్ట్ రైల్వే జోన్, రాయగఢ డివిజన్ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై ఓఎస్డీని నియమించామని కేంద్ర రైల్వే శాఖ. తెలిపింది.ఇప్పటి వరకు విశాఖ జోన్, రాయగఢ డివిజన్ ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్ సిద్దం కాలేదని స్పష్టం చేసింది కేంద్రం. తెలంగాణలో కాజీపేట కేంద్రంగా ఎలాంటి డివిజన్ ఏర్పాటు ప్రతిపాదన తమ వద్ద లేదని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## బాధిత బాలికను పరామర్శించిన కొల్లు

మచిలీపట్నం మచిలీపట్నంలో లైంగిక దాడికి గురైన బాలికను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలికకు ధైర్యం చెప్పారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నంలో మహిళా దినోత్సవం జరిగిన మరుసటి రోజున మహిళపై లైంగిక దాడి జరగడం సిగ్గుచేటు. బీచ్ కి వెళ్లిన జంటపై పాశవికంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. బాలిక ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు వెనక్కి తీసుకోవాలని ఆమెపై ఒత్తిడి చేస్తున్నారు. దాడికి గురైన బాలికకు ప్రభుత్వం 25 లక్షలు ఆర్ధిక సహాయం చేయాలి. అత్యాచారానికి పాల్పడిన వారికి వైసీపీ నేతలు కొమ్ము కాస్తున్నారు. బాధిత బాలికకు టీడీపీ అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు... నిత్యం ఎక్కడొకచోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయ. దిశా చట్టం ఏమైందో ఎక్కడ ఉందో ఎవరికి తెలియదు. పోలీసులు స్వేచ్ఛగా పని చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుంది. లైంగిక దాడికి గురైన బాలికకు న్యాయం జరిగే వరకు టీడీపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తుందని అన్నారు.

## రష్యాకు గుడ్‌బై చెప్పిన బ్రాండ్లు ఇవే!




ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో అనేక గ్లోబల్ బ్రాండ్స్ రష్యాలో తమ కార్యకలాపాలను రద్దు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. రష్యా చేపట్టిన దాడుల్ని నిరసిస్తూ, అనేక కంపెనీలు రష్యాను వీడుతున్నాయి. ఇప్పటికే కొన్ని కంపెనీలు పూర్తిగా రష్యాను వీడగా, మరికొన్ని కంపెనీలు కూడా అదేబాట పడుతున్నాయి. ముఖ్యంగా అమెరికాతోపాటు యూరప్ బ్రాండ్లు, ఉక్రెయిన్‌కు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. కాగా, కొన్ని సంస్థలు మాత్రం రష్యాలో వ్యాపార కార్యకలాపాలు కొనసాగించాలనే నిర్ణయించాయి. రష్యాను వీడుతున్న బ్రాండ్లలో కోకాకోలా, పెప్సీ అండ్ కో, యాపిల్ వంటి సంస్థలున్నాయి.

## అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు: బుద్దా వెంకన్న



అమరావతి : టీడీపీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 2.30 లక్షలు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని టీడీపీ నేత బుద్దా వెంకన్న ట్విటర్ వేదికగా హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉద్యోగాలు ఖాళీ ఉన్నా భర్తీ చెయ్యడం లేదని ఫేక్ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా ఖాళీగా ఉన్నది 66,309 పోస్టులే అంటూ లిఖితపూర్వకంగా సమాధానం చెప్పి జగన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేశారని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

## ఇదో మోసపూరిత బడ్జెట్: అచ్చెన్నాయుడు



అమరావతి: ఇదో మోసపూరిత బడ్జెట్ అని టీడీపీ శాసనసభ పక్ష ఉపనేత అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. అమరావతిపై హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా.. అందుకు తగిన రీతిలో బడ్జెట్ కేటాయింపులు లేవని తప్పుబట్టారు. ప్రభుత్వం కోర్టు ధిక్కరణకు పాల్పడిందన్నారు. బడ్జెట్‌లో అమరావతి ప్రస్తావనే లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ మోసాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

### అన్ని టిక్కెట్లు మేయర్ గారు ఏం చేసుకుంటారు?: పోతిన మహేష్

విజయవాడ : సినిమా టిక్కెట్లు కోసం మేయర్ లేఖ రాయడాన్ని జనసేన నేత పోతిన వెంకట మహేష్ ఖండించారు. మేయర్ హోదాలో సినిమా టిక్కెట్ల కోసం లేఖ రాయడం ఏమిటని ప్రశ్నించారు. ఒక్కో షోకు వంద టిక్కెట్లు అంటే అందరూ విస్తుబోతున్నారన్నారు. అన్ని టిక్కెట్లు మేయర్ ఏం చేసుకుంటారని ప్రశ్నించారు. మంత్రి ఒత్తిడితో ఈ లేఖ రాశారనిపిస్తోందని మహేష్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు కొంతమంది బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల భీమ్లా నాయక్ విషయంలో ఇది వెలుగులోకి వచ్చిందన్నారు. మంత్రి అనుచరులే ఈ టిక్కెట్లు కోసం లేఖ రాయించి ఉంటారన్నారు. షో కి వంద టిక్కెట్లు తీసుకుని ఏం చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. మేయర్ కూడా సంతకం చేసే ముందు ఒక్కసారి పరిశీలించాలని మహేష్ కోరారు.

## యోగి గొప్పతనమా? మోదీ ఘనతా?



లక్నో, మార్చి 11, యూపీలో బీజేపీ బంపర్ విజయం. సింగిల్ హ్యాండ్‌తో గ్రాండ్ విక్టరీ. అది యోగి గొప్పతనమా? మోదీ ఘనతా? అంటే వెంటనే సమాధానం చెప్పలేం. ఇద్దరిదీ కావొచ్చు.. కానీ, ఇద్దరు సమానుల్లో యోగినే కాస్త ఎక్కువ సమానం అనేది మాత్రం నిజం. ఆయన యోగినే అయినా.. అందరిలా ఆశ్రమాల్లో ఆవులు మేపుకునే సాధారణ సాధువు మాత్రం కాదు. రాజకీయ వ్యవసాయం చేసే సంచలన యోగి. సమాజంలోని కలుపు మొక్కలు పీకేసే ఖతర్నాక్ యోగి. క్రిమినల్స్‌కి యోగి రూపంలో ఉన్న యముడు.. సామాన్యులకు మనసున్న సాధువు. ప్రజలను మెప్పించిన ముఖ్యమంత్రి. ఇంతకీ ఐదేళ్ల యోగి పాలన ఎలా సాగింది? యూపీలో ఆయన మార్క్ ఎలా ఉంది?దేశంలోకే అతిపెద్ద రాష్ట్రం యూపీలో బీజేపీ ఘన విజయం సాధించింది. ఇదే జోష్‌తో 2024 ఎన్నికలకు రెడీ అవుతుంది. కమలనాథులకు యూపీ ఇచ్చిన కిక్ మామూలుది కాదు. థౌజెండ్ వాట్స్ పవర్ అది. కాషాయం కట్టుకున్న ఓ బక్కపలుచ మనిషి.. ఇంతటి ఖతర్నాక్ సీఎంగా మారుతారని ఆయన సీఎం కుర్చీపై కూర్చొనే వరకూ ఎవరూ ఊహించనేలేదు. ఇప్పుడు ప్రధాని అభ్యర్థిగా మోదీ తర్వాత అంతటి క్రేజ్.. ఇమేజ్ ఉన్న లీడర్ ఎవరంటే అంతా యోగినే చూపిస్తున్నారు. మోదీలానే ఎలాంటి అవినీతి మరకలు లేని.. మిస్టర్ క్లీన్ యోగి ఆదిత్యనాథ్. సీఎంగా.. హోం, రెవెన్యూ, హౌసింగ్, మైన్స్ లాంటి కీలకమైన 36 మంత్రిత్వ శాఖలను తన ఆధీనంలోనే ఉంచుకున్నారు. స్వచ్ఛమైన పాలన అందించారు. అందుకే, యూపీ సీఎం యోగిని.. బీజేపీలో మోదీ 2.ా అంటారు. ఇటీవలి ఇండియా టుడే సర్వేలో.. బీజేపీ తరపున మోదీ తర్వాత ప్రధాని అభ్యర్థిగా అత్యంత పాపులారిటీ ఉన్న నేతగా యోగి నిలిచారు. యోగి వయస్సు 49 ఏళ్లే. ఆయన ఏనాటికైనా బీజేపీ పీఎం అభ్యర్థి అవుతారని అంటున్నారు. యూపీలో నేరగాళ్ల పాలిటి సింహస్వప్నం ఈ సాధువు. గడిచిన ఐదేళ్లలో 182 మంది క్రిమినల్స్‌ను ఎన్‌కౌంటర్‌లో కాల్చిపారేశారు. 4,206 మందికి కాళ్లపై బుల్లెట్లు దించారు. 21,625 మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టారు. యోగి పాలనతో యూపీలో నేరాల సంఖ్య బాగా తగ్గాయి. నేరస్తులు తాము బయట ఉండటం కంటే.. జైల్లో ఉంటేనే కనీసం ప్రాణాలతోనైనా మిగులామని భయపడ్డారంటే.. యోగి హయాంలో లా అండ్ ఆర్డర్ ఎంత అటెన్షన్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక, కేంద్ర నిధులు, పథకాలు యూపీలో వరదలా పారాయి. 2.4 కోట్ల మందికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, 1.5 కోట్ల మందికి పీఎం ఉజ్వల, 7.8 కోట్ల జన్‌ధన ఖాతాలు, 80 లక్షల కుటుంబాలుకు ఉపాధి హామీ , 10.2 కోట్ల మందికి పీఎం ఆవాస్, 1.3 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్, రూ.36 వేల కోట్లతో పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాలను అమలు చేశారు. విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, యూనిఫామ్ అలవెన్సులు.. మతాలకు అతీతంగా బీజేపీకి ఓట్లను తెచ్చిపెట్టాయి. మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు స్కూటర్లు, 60 ఏళ్లు పైబడిన మహిళలకు ప్రజారవాణాలో ఉచిత ప్రయాణం వంటి ఎన్నికల హామీలు బాగానే వర్కవుట్ అయ్యాయి. మతమార్పిడి నిరోధక చట్టానికి సవరణలు చేసి లవ్‌జిహాద్‌కు పాల్పడే వారికి పదేళ్ల జైలు శిక్ష వంటి హామీలు కలిసొచ్చాయి. మూడు వ్యవసాయ చట్టాలతో బీజేపీ నష్టపోకుండా.. యూపీ ఎన్నికల్లో ఆ ప్రభావం పడకుండా.. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, గోధుమ, వరికి కనీస మద్దతు ధర వంటివి ప్రకటించింది.

### మద్యాహ్న బోజనం వికటించి 40 మంది పిల్లలకు అస్వస్థత

నంద్యాల నంద్యాల పట్టణంలో విశ్వనగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ రోజు మద్యాహ్నం బోజనం వికటించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు. ఈ రోజు మెనుప్రకారం పొంగలి సాంబారు గుడ్డు ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. నాసిరకం గుడ్డు వలన మాకు వాంతులు విరేచనాలు కావడంతో ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఈ విషయం సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్ ను అడుగితే పిల్లలకు ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## భారతీయ దౌత్యాధికారికి పాక్ సమ్మన్లు

ఇస్లామాబాద్: భారతీయ సూపర్ సోనిక్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్ తన గగనతలంలోకి ప్రవేశించినందుకుగాను పాకిస్థాన్ ఇస్లామాబాద్‌లోని భారతీయ ఛార్జ్ డి అఫైర్స్‌ను సమ్మన్ చేసింది. ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే తన గగనతలంలోకి ఓ ఎగిరే వస్తువు రావడంపై ఆక్షేపణను తెలిపింది. ఈ ఘటనపై పారదర్శక, సంపూర్ణ విచారణ జరపాలని కోరింది. భారత్‌లోని సూరత్‌గఢ్ నుంచి పాకిస్థాన్‌లోకి మార్చి 9న 6.43 గంటలకు సూపర్ సోనిక్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్ ప్రవేశించిందని విదేశాంగ కార్యాలయం ఓ ప్రకటన జారీచేసింది. అయితే ఎగిరే వస్తువు చివరికి అదేరోజు సాయంత్రం 6.50 గంటలకు పాకిస్థాన్‌కు చెందిన పంజాబ్‌లోని మియాన్ చున్ను నగరం వద్ద నేల కూలింది. అయితే దీని వల్ల ఎలాంటి నష్టం జరగలేదని సమాచారం. అయితే ఈ ఘటనపై భారత్ తరఫు నుంచి ఎటువంటి ప్రతిచర్య లేదు.



# బడ్జెట్ కేటాయింపుల కే పరిమితం



## స్కీములు రద్దుచేసి నిధులను నవరత్నాలకు మళ్ళించారు

## - జగన్ ప్రభుత్వంలో సంక్షేమం కాదు సంక్షోభం!- టిడిపి నేత " కదిరి కోట ఆదెన్న

ఎమ్మిగనూరు (విభారె ప్రతినిధి):- నేడు శాసనసభ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన 2022-2023 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపులకే పరిమితమని టిడిపి నాయకులు కదిరి కోట ఆదెన్న ఆరోపించారు. శాసన సభలో ప్రకటించిన బడ్జెట్ పై శుక్రవారం ఆయన స్పందించారు. ఈ సందర్భంగా కదిరి కోట ఆదెన్న మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేసి కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి నేడు ఎస్సీ సబ్ ప్లాన్ కు రూ.18.518 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ కు రూ.6.145 కోట్లు, బీసీ సబ్ ప్లాన్ కు రూ.29.143 కోట్లు, మైనార్టీ యాక్షన్ ప్లాన్ కు రూ.3.532 కోట్లు, మైనారిటి సంక్షేమానికి రూ.1750.50కోట్లు, క్రిస్టియన్ కార్పొరేషన్ కు రూ.113.4 కోట్లు, బీసీ కార్పొరేషన్ కు రూ.6345.82 కోట్లు కేటాయించడం కేవలం కాగితాలకే పరిమితం అన్నారు. గత ఏడాది బడ్జెట్లో కేటాయించిన నిధులు అణగారిన వర్గాల సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారో తేల్చి చెప్పాలన్నారు. నిధులను ఖర్చు చేయకుండా నవరత్నాల కు మళ్లీస్తూ.. జగన్ ప్రభుత్వం సంక్షేమం ను సంక్షోభం గా మార్చారని దుయ్యబట్టారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు గారు తన హయాంలో.. బడ్జెట్లో సంక్షేమం కోసం రూ.1.01 లక్షల కోట్లు నిధులు కేటాయింపు చేసి ఎస్సి సంక్షేమానికి రూ.40.254 కోట్లు, ఎస్టీలకు రూ.14.210 కోట్లు, బీసీలకు రూ.36.472.65 కోట్లు, ముస్లిం మైనార్టీలకు రూ.3.215 కోట్లు, వివిధ సంక్షేమ కార్పొరేషన్లు, ఫెడరేషన్ ల ద్వారా రూ.1973 కోట్లతో ఖర్చు చేసి లక్షలాది మందికి లబ్ధి పొందేలా నిధులు ఖర్చు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిధులను ఖర్చు చేయకుండా.. బడ్జెట్ లో ఎంత కేటాయించిన లాభం లేదన్నారు.


## విద్యార్థి నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులు ఆపాలి

### - ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకుల డిమాండ్

నందవరం (విభారె ప్రతినిధి):-రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఉద్యోగాల భర్తీకి ఈ నెల 12న విజయవాడలో లెనిన్ సెంటర్ నందు జరుగు మహాధర్నా ఆందోళన కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్తారని ఉద్దేశంతో విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తగదని ఇది అన్యాయం అమానుషమని విద్యార్థుల ముందస్తు అక్రమ అరెస్టు ఆపాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు విజేంద్ర,రంగప్పలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నందవరం మండలం పోలీస్ స్టేషన్ లో పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్లో నిర్బంధించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులను పరామర్శించారు. అనంతరం రాష్ట్ర బడ్జెట్ లో విద్యా యువజన రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ ఉద్యోగ విరమణ వయస్సు 58 సంవత్సరాలకు తగ్గించాలని తదితర డిమాండ్లతో ఈనెల 12వ తేదీన విజయవాడ లెనిన్ సెంటర్ నందు జరుప తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి వెళ్తారని ఉద్దేశంతో విద్యార్థి నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తుగా అరెస్టు చేయడం తగదని ఇది పిరికి ప్రభుత్వమని అసలు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా లేక నియంతృత్వ పాలనలో ఉన్నామా రాష్ట్రంలో మానవ హక్కులు లేవా అని ప్రశ్నించారు ఇటువంటి చర్యలను రాష్ట్ర ప్రజానీకం ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఏ.ఐ. ఎస్.ఎఫ్ నాయకులు కోరుకుంటున్నారు.



# నాసికా రద్దీకి కారణాలు ఏమిటి? వాటిని ఎలా నయం చేయువచ్చు?




కొన్నిసార్లు మన శరీరంలో చిన్న సమస్య కూడా చాలా తప్పుడు హాని కలిగించవచ్చు. ఆ వర్గంలో చాలా మందికి నాసికా రద్దీ ఉంటుంది. వారు దానిని సమస్యగా తీసుకోరు. దానికి నివారణ లేదు. కానీ ఈ సాధారణ ముక్కు కారటం మన శరీరంలో తప్పుడు సమస్యకు సంకేతంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముక్కులో జలదరింపు మనకు వికారం లేదా అసౌకర్యంగా అనిపిస్తుంది. కొన్నిసార్లు ఈ ఇబ్బంది కొన్ని సెకన్లు మాత్రమే ఉంటుంది. అప్పుడు అది ఆటోమేటిక్‌గా వెళ్లిపోతుంది. వారు ఎందుకు అంత పేలవంగా చేస్తున్నారనేది బహుశా ఒక కారణం. అవి ఏమిటో మీరు ఈ పోస్ట్‌లో చూడవచ్చు. 1. అలర్జీలు 1. అలర్జీలు నాసికా రద్దీకి ప్రధాన కారణాలలో అలెర్జీ ఒకటి. ఒక నిర్దిష్ట వాతావరణంలో, ఒక నిర్దిష్ట పదార్థానికి వ్యతిరేకంగా, మన రోగనిరోధక వ్యవస్థ దాని రోగనిరోధక సామర్థ్యాన్ని వ్యక్తం చేసినప్పుడు ముక్కులో జలదరిస్తుంది. ఇది ఆహార పదార్థం లేదా తాజా సువాసన లేదా దుమ్ము లేదా ధాన్యాలు కావచ్చు. మన శరీరంలో అలెర్జీ కారకాలు ఉంటే, మనం వాసన పీల్చిన వెంటనే, మన శరీరం మన ముక్కుకు సమాచారాన్ని పంపుతుంది. తద్వారా మన ముక్కులో సిగ్గు వస్తుంది. ఆ వాసనకు వ్యతిరేకంగా మన శరీరం నిరంతరం తుమ్ములు మరియు శ్లేష్మాన్ని తొలగిస్తుంది మరియు ప్రతిచర్యను నయం చేస్తుంది. ఈ సంఘటన మన ఇంటి లోపల లేదా బహిరంగ స్థలం వెలుపల జరగవచ్చు. దుమ్ము లేదా ధూళికి అలర్జీలు నాసికా రద్దీకి అత్యంత సాధారణ కారణాలు. అలర్జీ స్వభావాన్ని బట్టి, తగిన వైద్య చికిత్స అందించాలి. సాధారణంగా అలర్జీలు కాలానుగుణంగా లేదా అన్ని సమయాల్లోనూ ఉండవచ్చు. అలర్జీలను నివారించాలంటే, అలర్జీ స్వభావాన్ని నిర్ధారించడానికి మరియు దానికి తగినట్లుగా చికిత్స చేయడానికి క్రమం తప్పకుండా వైద్య పరీక్ష చేయాలి. జుట్టుకు హెయిర్ డై ఉపయోగించడం వల్ల కలిగే వ్యాధులు!జుట్టుకు హెయిర్ డై ఉపయోగించడం వల్ల కలిగే వ్యాధులు! 2. వైరస్ 2. వైరస్ నాసికా రద్దీకి మరొక ప్రధాన కారణం వైరస్. వైరస్ సోకినప్పుడు మరియు అది మన శరీరంలో ఎక్కువ కాలం ఉండిపోయినప్పుడు, అది మన ముక్కులో జలదరింపుకు కారణమవుతుంది. వైరస్ అంటుకొంటే, అది శరీరంలోని ఇతర భాగాలకు సోకుతుంది. అయితే ఇది సాధారణ జలుబుకు కారణమయ్యే సాధారణ వైరస్ కావచ్చు. సాధారణంగా అబద్దాలు చెప్పేవారు సంవత్సరానికి 2 నుంచి 3 సార్లు జలుబు చేస్తారు. కానీ అబ్బాయిలకు తరచుగా జలుబు వస్తుంది. కాబట్టి వారు తరచుగా ముక్కు కారటం కలిగి ఉంటారు. మరియు అది వారికి ఆగ్రహం మరియు కోపాన్ని కలిగిస్తుంది. సాధారణ జలుబు లేదా వైరస్ కారణంగా మనకు ముక్కు కారటం అనిపిస్తే, ఈ క్రింది చిట్కాలు చేయడం మంచిది. - ముక్కులోని శ్లేష్మం అంతా పోయే వరకు తరచుగా తుమ్ముతూ ఉండండి. - మన ముఖాన్ని వేడి నీటితో కడుక్కోవాలి. - చల్లటి నీరు తాగవద్దు. - క్రిమినాశక మాత్రలు తీసుకోవడం మంచిది. ఈ అలవాటు ఉన్న వ్యక్తులకు త్వరలో గుండెపోటు వస్తుంది ... జాగ్రత్త ...ఈ అలవాటు ఉన్న వ్యక్తులకు త్వరలో గుండెపోటు వస్తుంది ... జాగ్రత్త ... 3. సైనసిటిస్ (సైనసిటిస్) 3. సైనసిటిస్ (సైనసిటిస్) దీర్ఘకాలిక తీవ్రమైన సైనస్ సమస్య వల్ల కూడా నాసికా రద్దీ ఏర్పడుతుంది. అబద్దాల మధ్య సైనస్ సమస్య సాధారణం. ఇది వారికి ముక్కు కారడానికి కారణమవుతుంది. మీకు ఒక వారానికి పైగా నాసికా రద్దీ ఉంటే, అది దీర్ఘకాలిక సైనస్ సమస్య వల్ల కావచ్చు. ముక్కులో తుమ్ములు మరియు జలదరింపు కొనసాగితే, అది మనకు వికారం కలిగిస్తుంది. మన ముక్కు మార్గంలో మంట లేదా అలర్జీ ఉన్నప్పుడు సైనసిటిస్ వస్తుంది. కింది ప్రభావాలు సైనస్ సమస్య వల్ల కలుగుతాయి. - అలసట లేదా అలసట - కళ్ల చుట్టూ ఉన్న ప్రాంతాల నొప్పి మరియు మృదుత్వం - శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది సైనస్ సమస్యను నిర్ధారించడానికి, మీరు మొదట డాక్టర్‌ను చూడాలి మరియు సరైన వైద్య చికిత్సను తీసుకోవాలి. కొన్నిసార్లు ఈ సైనస్ సమస్య నెలవారీ లేదా వార్షికంగా ఉంటుంది. అయితే ఔషధం సహాయంతో సైనస్ సమస్యను నియంత్రించవచ్చు. తరచుగా మైకమా? అందుకు ఇదీ ఒక కారణం..తరచుగా మైకమా? అందుకు ఇదీ ఒక కారణం.. 4. నాసికా పాలిప్స్ 4. నాసికా పాలిప్స్ దీర్ఘకాలిక సైనస్ సమస్యలు ఉన్నవారిలో ముక్కుపుడకలు వస్తాయి. సాధారణంగా నాసికా మాంసం పెరుగుదల చాలా తక్కువగా ఉంటుంది. ఈ మాంసం పెరుగుదల క్యాన్సర్‌కు కారణం కాదు. ఇది నాసికా భాగంలో సన్నని గీతలా పెరుగుతుంది.

# 'సర్కారు వారి పాట' అక్కడ కూడా పాడేస్తారట



టాలీవుడ్ లో ప్రస్తుతం ఎక్కువగా పాన్ ఇండియా చిత్రాలే రూపొందుతున్నాయి. ఏ స్టార్ హీరో సినిమా తీసుకున్నా నాలుగైదు భాషల్లో రిలీజ్ అవుతోంది. మారిన మార్కెట్ ని.. పరిస్థితులకు అనుగుణంగా మన స్టార్ హీరోలు తమ మార్కెట్ ని విస్తరించుకోవాలనే ఆలోచనలో పడుతున్నారు. తాము నటించిన సినిమాలని ఇతర భాషల్లోనూ ఏక కాలంలో విడుదల చేసి తమ మార్కెట్ స్థాయిని పెంచుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రేసులో ఇప్పటికే బాహుబలితో ప్రభాస్ 'పుష్ప ది రైజ్'తో అల్లు అర్జున్ డిస్టింక్షన్ లో పాసయ్యారు. పాన్ ఇండియా స్టార్ లుగా మారిపోయారు. వీరి తరువాత నేచురల్ స్టార్ నాని కూడా ప్రయత్నించాడు. నాని తను నటించిన 'శ్యామ్ సింగరాయ్' చిత్రాన్ని తెలుగులో పాటు తమిళ మలయాళ కన్నడ భాషల్లోనూ విడుదల చేశాడు. ప్రచారం కూడా చేశాడు. కానీ తెలుగుకు మించి అక్కడ ఈ సినిమా ఆకట్టుకోలేకపోయింది. ఈ హీరో తరువాత లైన్ లో వున్న హీరో విజయ్ దేవరకొండ.'లైగర్' మూవీతో పాన్ ఇండియా ని టార్గెట్ చేశాడు. పూరి జగన్నాథ్ డైరెక్ట్ చేస్తున్న ఈమూవీ ఆగస్టులో ఐదు భాషల్లో విడుదల కాబోతోంది. ఇదే తరహాలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కూడా 'హరి హర వీరమల్లు'తో పాన్ ఇండియాని టార్గెట్ చేశాడు. ఇది చిత్రీకరణ దశలో వుంది. ఇలా వరుసగా క్రేజీ హీరోలు పాన్ ఇండియా స్థాయిలో మార్కెట్ ని విస్తరించుకునే పనుల్లో బిజీగా వుంటే సూపర్ స్టార్ మహేష్ బాబు లేట్ గా రంగంలోకి దిగుతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'సర్కారు వారి పాట'. పరశురామ్ డైరెక్షన్ లో మైత్రీ మూవీ మేకర్స్ 14 ప్లస్ రీల్స్ జీఎంబీ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థలు సంయుక్తంగా ఈ మూవీ ని నిర్మిస్తున్నాయి. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని పరశురామ్ తెరకెక్కిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లిరికల్ వీడియో 'కళావతి..' ఇటీవలే విడుదలై నెట్టింట రికార్డుల మోత మోగిస్తోంది. బ్యాంకింగ్ కుంభకోణం నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు ఒకే సారి తమిళంలోనే రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇందులో విశేషం ఏంటంటే తమిళ వెర్షన్ కు హీరో మహేష్ బాబు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకోబోతున్నారట. ఇలా మహేష్ తన సినిమాకు తమిళంలో డబ్బింగ్ చెప్పుకోవడం ఇదే తొలిసారని మేకర్స్ చెబుతున్నారు. వున్నట్టుండి మహేష్ లో ఈ మార్పుకి కారణం రానున్న త్రివిక్రమ్ మూవీతో పాటు రాజమౌళి సినిమా కూడా పాన్ ఇండియా స్థాయి చిత్రాలే కావడం.. వాటికి తన వాయిస్ నే ఇతర భాషల్లోనూ వినిపించాలని మహేష్ భావిస్తున్నారు కాబట్టే ఇప్పటి నుంచే ప్రాక్టీస్ గా వుంటుందని 'సర్కారు వారి పాట' తమిళ వెర్షన్ కు తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకోబోతున్నారని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. మహేష్ ముందు చూపుని చూసి ఫ్యాన్స్ మురిసిపోతున్నారట.

# రాధేశ్యామ్ లవ్ స్టోరీ మాత్రమే కాదు అంతకు మించి..!



కరోనా కష్ట కాలం తర్వాత ఇండియన్ బాక్సాఫీస్ వద్దకు రాబోతున్న అతి పెద్ద సినిమా రాధేశ్యామ్. ఈ రెండేళ్ల కాలంలో ఒక్కటి రెండు సినిమా లు తప్ప పెద్దగా సినిమా లు 2019 సంవత్సరంలో వచ్చిన స్థాయిలో వసూళ్లను కాని రెస్పాన్స్ ను కాని దక్కించుకోలేదు. రాధేశ్యామ్ సినిమా రికార్డు బ్రేకింగ్ వసూళ్లతో కుమ్మేయడం కోసం ఎదురు చూస్తూ ఉంది. అభిమానులతో పాటు సినీ విశ్లేషకులు అంతా కూడా అయిదు వందల కోట్లు ఖాయం అంటూ నమ్మకంగా ఉన్నారు. సినిమా గురించిన విషయాలు.. విశేషాలు అంచనాలను రోజు రోజుకు పెంచుతూనే ఉన్నాయి. తాజాగా దర్శకుడు రాధాకృష్ణ మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను తెలియజేశాడు. ఇప్పటికే ఈయన ఈ సినిమా యాంటీ క్లైమాక్స్ తో ముగియదు అంటూ తెలియ జేయడంతో అభిమానులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం ఈ కథను రాసుకున్న తాను ఒక అద్భుతంగా తెరకెక్కించడానికి ప్రభాస్ మరియు యూవీ క్రియేషన్స్ వారు మద్దతుగా నిలిచారని చెప్పుకొచ్చాడు. ఈ సినిమా లో ఫైట్లు ఉండవు.. చేజింగ్ లు యాక్షన్ సన్నివేశాలు భారీ డైలాగ్స్ ఉండవు. కాని ఈ సినిమాలో ప్రేమ కోసం ఒక పెద్ద యుద్దమే జరుగుతుందని.. ప్రేమ డైలాగ్స్ భారీ డైలాగ్స్ ను మించి ప్రేక్షకుల మనసుల్లో నిలిచి పోతాయనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నాడు. మరో వైపు ఈయన సినిమా గురించి మరింతగా అంచనాలు పెంచే విధంగా కామెంట్స్ చేశాడు. తాజా ఇంటర్వ్యూలో ఈయన చేసిన వ్యాఖ్యలు సినిమా పై అంచనాలు పెంచేస్తున్నాయి. మొదటి నుండి ఈ సినిమాను ఒక ప్యూర్ లవ్ స్టోరీ అంటూ ప్రచారం చేస్తున్నారు. లవ్ స్టోరీ మాత్రమే కాకుండా ఈ సినిమా ఒక అద్భుతమైన థ్రిల్లర్ అని కూడా దర్శకుడు చెప్పుకొచ్చాడు. సినిమా కథ మరియు సన్నివేశాలు ప్రేక్షకులను థ్రిల్ కు గురి చేస్తాయని ఆయన చెబుతున్నాడు. ప్రతి సన్నివేశం కూడా అద్భుత లోకాల్లో విహరించేలా చేస్తాయని ఆయన చెబుతూ ఉంటే సినిమా ను ఎప్పుడెప్పుడు చూస్తామా అనిపిస్తుంది. ప్రభాస్ మరియు పూజా హెగ్డే ల లుక్ లకు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది. అంతే కాకుండా ఈ సినిమా మొత్తం కూడా ఒక అందమైన పెయింటింగ్ మాదిరిగా ఉంటుందని మేకర్స్ చెబుతూ వచ్చిన విషయం నిజమే అన్నట్లుగా ట్రైలర్ మరియు టీజర్ లు ఉన్నాయి. ఇద్దరి మధ్య ఒక అద్భుతమైన ప్రేమ కథ.. ఆ ప్రేమ కథ క్లైమాక్స్ లో దాదాపుగా పావు గంట ఉండే ఓడ ఎపిసోడ్ ఇలా ప్రతి ఒక్కటి కూడా సినిమా సూపర్ హిట్ అవ్వడంలో ఉపయోగపడుతాయని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. రికార్డు బ్రేకింగ్ అడ్వాన్స్ బుకింగ్ అవుతున్న రాధేశ్యామ్ సినిమా సరికొత్త రికార్డులను నమోదు చేస్తుందేమో చూడాలి.

# ప్రభాస్ ప్రోత్సాహంతో రంగంలోకి రెబల్ స్టార్ డాటర్!



ఎన్టీఆర్ .. ఏఎన్నార్ .. కృష్ణ వీరంతా స్టార్స్ అయ్యాక ఒక నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసుకుని సినిమాలను నిర్మించడం మొదలుపెట్టారు. బయట బ్యానర్లలో సినిమాలు చేస్తూనే సొంత బ్యానర్లలో తమ అభిరుచికి తగిన సినిమాలు చేసి సక్సెస్ అయ్యారు. అతి పెద్ద బ్యానర్లలో తమ బ్యానర్ కూడా ఒకటి అనే స్థాయికి ఆ నిర్మాణ సంస్థలను తీసుకుని వెళ్లగలిగారు. అయితే కృష్ణంరాజు దగ్గరికి వచ్చేసరికి ఆయన తనను తాను హీరోగా నిలబెట్టుకోవలసిన .. నిరూపించుకోవలసిన అవసరం వచ్చింది. అప్పుడు ఆయన 'గోపీకృష్ణ మూవీస్' బ్యానర్ ను ఏర్పాటు చేశారు. కృష్ణంరాజు సొంత బ్యానర్లో వచ్చిన ప్రతి సినిమా ఆయన కెరియర్ గ్రాఫ్ ను పెంచుతూ వెళ్లింది. వరుస హిట్లను అందిస్తూ రెబల్ స్టార్ బిరుదును తీసుకొచ్చింది. ఆ తరువాత కాలంలో కృష్ణంరాజు సినిమాలను తగ్గించుకోవడం .. రాజకీయాల వైపు వెళ్లడం వలన ఆయన ఈ బ్యానర్లో వరుస సినిమాలను నిర్మించలేకపోయారు. మళ్లీ ఈ మధ్య కాలంలోనే ఈ బ్యానర్ పేరు తెరపై కనిపిస్తోంది .. వినిపిస్తోంది. అందుకు కారణం ఆయన కూతురు 'ప్రసీద'. ప్రస్తుతం ఈ బ్యానర్ కి సంబంధించిన అన్ని వ్యవహారాలను ప్రసీద చూసుకుంటోంది. కృష్ణంరాజు కూతురే అయినా .. బలమైన సినిమా నేపథ్యం కలిగిన కుటుంబానికి వారసురాలే అయినా ఆమె బయట జనానికి పెద్దగా తెలియదు. అలా అని చెప్పేసి ఎలాంటి అనుభవం లేకుండా వారసురాలిననే అర్హతతోనే ఆమె నిర్మాణ బాధ్యతలను చేపట్టలేదు. లండన్ లో ఆమె మాస్టర్స్ ను .. అమెరికాలో ప్రొడక్షన్ కోర్స్ ను పూర్తి చేశారు. ముంబైలో కొన్ని సినిమాలకు పనిచేశారు. అలాగే నెట్ ఫ్లిక్స్ లో ఓ వెబ్ సిరీస్ కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా ఉన్నారు. ఇలా చాలా కాలంగా తనకి అవసరమైన అనుభవాన్ని సంపాదించడంలోనే ఆమె ఉన్నారు. అయితే ఇలా గోపీకృష్ణ బ్యానర్ ను ముందుకు తీసుకుని వెళ్లే దిశగా ప్రసీద నిర్ణయం తీసుకున్నప్పుడు ఆమెను ముందుగా ప్రోత్సహించింది ప్రభాసేనట. ఈ విషయంలో ఇప్పటికీ ఆమె వెన్నంటే ఉంటూ వస్తున్నాడట. ఆయన హీరోగా చేసిన 'రాధేశ్యామ్' సినిమాకి ఆమె కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఇకపై ఆమె గోపీకృష్ణ బ్యానర్లో భారీ సినిమాలు .. ఓ మాదిరి బడ్జెట్ సినిమాలు .. వెబ్ సిరీస్ నిర్మిస్తూ వెళ్లనున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు జరిగిపోతూనే ఉన్నాయి. మున్ముందు గోపీకృష్ణ బ్యానర్ మరిన్ని ప్రయోగాలకు నిలయంగా మారనుందన్న మాట.

# సూర్య, చహర్, భువీ, పాండ్యా.. టీమిండియాకు గాయాల బెడద.. ద్రవిడ్ మాస్టర్ ప్లాన్.. అతడికి ప్రమోషన్ ఇచ్చి! ఆపై



టీమిండియా ఆటగాళ్లు వరుసగా గాయాల బారిన పడుతున్న నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. టీమిండియా ఫిజియో నితిన్ పటేల్‌ను జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)కి అటాచ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఆయనకు ప్రమోషన్ ఇచ్చి హెడ్ స్పోర్ట్స్ సైన్స్ అండ్ మెడిసిన్ పదవి ఇవ్వనున్నట్లు వార్తలు వెలువడనున్నాయి. కాగా టీమిండియా స్టార్ ఆటగాళ్లు దీపక్ చహర్, సూర్యకుమార్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి తదితరులు గాయాల బారిన పడి ఎన్‌సీఏలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలిసిందే. వీరితో పాటు మరికొందరు ప్లేయర్లు కూడా అక్కడే శిక్షణ పొందుతున్నారు. హార్దిక్ పాండ్యా సైతం ఫిట్‌నెస్ సాధించేందుకు శ్రమిస్తున్నాడు. ఇక ఈ ఏడాది టీ20 వరల్డ్‌కప్, ఆ తదుపరి సంవత్సరం వన్డే ప్రపంచకప్ జరుగనుంది. ఇలా వరుస ఐసీసీ ఈవెంట్ల నేపథ్యంలో ఆటగాళ్లు గాయాలపాలవడం టీమిండియాలో ఆందోళనకు కారణమైంది. ఈ విషయంపై దృష్టి సారించిన హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్.. నితిన్ పటేల్‌ను ఎన్‌సీఏకు పంపాలన్న ఆలోచనను బీసీసీఐతో చర్చించినట్లు క్రిక్‌బజ్ తన కథనంలో పేర్కొంది. అనువజ్ఞుడైన నితిన్ ఎన్‌సీఏలో ఉంటే జట్టుకు మేలు చేకూరుతుందన్న వాదనతో ఏకీభవించిన బోర్డు.. ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. శ్రీలంకతో బెంగళూరు వేదికగా జరుగనున్న రెండో టెస్టు తర్వాత ఇందుకు సంబంధించి ప్రకటన వెలువరించే అవకాశం ఉందని పేర్కొంది. అంతేగాక ఇటీవల ఫిజియోథెరపిస్ట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానించిన బోర్డు.. సీనియర్ వుమెన్ టీమ్ కోసం సీనియర్ ఫిజియోథెరపిస్ట్ కోసం అన్వేషణలో పడినట్లు పేర్కొంది.

## అలా కాదు.. ఇలా.. ! నెట్ సెషన్‌లో పాల్గొన్న యువ ప్లేయర్‌కు ధోని సూచనలు!

అండర్ -19 వరల్డ్‌కప్ స్టార్ రాజ్‌వర్ధన్ హంగర్కర్ నెట్స్‌లో చెమటోడుస్తున్నాడు. బ్యాట్, బంతితో ప్రాక్టీసు చేస్తున్నాడు. మిస్టర్ కూల్ ధోని సలహాలు, సూచనలు తీసుకుంటూ ఆటపై దృష్టి సారించాడు. కాగా ఐపీఎల్ మెగా వేలం-2022లో భాగంగా చెన్నై సూపర్‌కింగ్స్ రాజ్‌వర్ధన్‌ను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. రూ. 1.5 కోట్లు చెల్లించి అతడిని సొంతం చేసుకుంది. ఇక ఐపీఎల్-2022 సన్నాహకాల్లో భాగంగా ధోని సారథ్యంలోని సీఎస్‌కే ఇప్పటికే సూరత్ చేరుకుని ప్రాక్టీసు చేస్తోంది. ఇందులో భాగంగా రాజ్‌వర్ధన్ గురువారం ప్రాక్టీసు సెషన్‌లో పాల్గొన్నాడు. సిక్సర్లు బాదుతూ తన బ్యాటింగ్ నైపుణ్యాలు ప్రదర్శించిన అతడు.. ఫీల్డింగ్ కోచ్ సలహాలతో బంతితోనూ మెరిశాడు. ఇందుకు సంబంధించిన వీడియోను సీఎస్‌కే సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ క్రమంలో .." ఏయ్.. రాజ్‌వర్ధన్.. అలా కాదు.. ఇలా.. కాస్త చూసుకో! అంటూ ధోని సలహాలు ఇస్తున్నాడు. సరే భయ్యా! కాగా డిఫెండింగ్ చాంపియన్ చెన్నై, రన్నరప్ కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య మార్చి 26న మ్యాచ్‌తో 15వ సీజన్ ఆరంభం కానుంది. ముంబై వేదికగా అత్యధిక మ్యాచ్‌లు జరుగనున్న నేపథ్యంలో అక్కడి పిచ్‌లను పోలి ఉండే సూరత్ స్టేడియంను సీఎస్‌కే ప్రాక్టీసు కోసం ఎంచుకోవడం విశేషం. ఇక రాజ్‌వర్ధన్ విషయానికొస్తే అతడు గంటకు 140 కి.మీ. వేగంతో బంతిని విసరగలడు. అంతేకాదు జట్టుకు అవసరమైన సమయంలో బ్యాట్‌తోనూ రాణించగలడు. అండర్-19 వరల్డ్ కప్ టోర్నీలో ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో మూడు వరుస సిక్సర్లు బాది బ్యాటింగ్ పదును చూపించాడు. ఈ క్రమంలో చెన్నై ఫ్రాంఛైజీ దృష్టిని ఆకర్షించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190